Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 12-5-43 No. 34

ట్యూనీసియా యుద్ధం :

శత్రుసేనకు దిగ్బంధము

హమ్మామెట్ బ్రిటిషు స్వాధీనం

లండన్, మే 11:—

ట్యూనీసియా ఈశాన్యపు అగ్రమగు బాన్ ద్వీపకల్పములో ప్రవేశించుచోట జరిగిన యుద్ధమున 20 వేల మంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి. ధ్వంసమైన జర్మను యుద్ధసామగ్రితో రోడ్లు నిండిపోయెను. మిత్రసేనల త్వరిత పురోగమనముతో విస్మితులైన జర్మను సైనికులకు కర్తవ్యము బోధపడుటలేదు. జర్మనులు విడిచిపెట్టి పారిపోవుచున్న ఆయుధముల కుప్పలు మిత్రమండలి కెంతైనను ఉపకరించును. అవి ఉపయోగించుటకు వీలుగా నున్నవి.

హమ్మామెటు స్వాధీనము

ట్యూనీసియకు ఆగ్నేయమున గల హమ్మామ్ లీఫ్ క్లెరిల్లీల నీరుగా వచ్చి ప్రథమ బ్రిటిషు సైన్యము యొక్క టాంకు దళములు బాన్ ద్వీపకల్పపు దక్షిణ తీరమున గల హమ్మామెటులో ప్రవేశించెను. హమ్మామెటు, కోస్తాలో అష్టమ బ్రిటిషు సైన్యము స్థావర మేర్పరచుకొనియుండిన ఎన్ ఫిడవిల్లీకి 20 మైళ్లఈశాన్యము.

బాన్ ద్వీపకల్పంలో శత్రుసేనకు దిగ్బంధము

సోలిమాన్ హమ్మామ్ లీఫ్, హమ్మామెటు లను బ్రిటిషువారు పట్టుకొనుటవల్ల బాన్ ద్వీపకల్పమునకు బయట గడియ వేసినట్లైనది. అచ్చటి సేన సముద్రతీరము వంకకు నుండుకుపోయి పారిపోవలెనే కాని భూమార్గముగా వెనుకకు వచ్చుటకు వీలులేదు. సోలిమానుకు 8 మైళ్ల తూర్పున మెజెజ్ బాజెల్కాకూడ శత్రురహితమైనది.

జర్మనుల విధ్వంస కార్యక్రమము

బాన్ ద్వీపకల్పములో తమకు గల ఆయుధ సామగ్రిని పెట్రోలు నిలువలను జర్మనులు నాశనము చేసికొనుటకూడ త్వరలో ఈ ప్రదేశము బ్రిటిషు కాగలదనియు త్వరలో యుద్ధము తమకు ప్రతికూలముగా ముగియనియు జర్మనులు భావించుచున్నట్లు విదితమగుచున్నది.

సముద్రము మీదుగా సిసిలీకి పారిపోవుటకు కూడ బ్రిటిషునౌకాదళము విమాన దళము బాంబులు గుండ్లు కురిపించుచు ఆటంకముగా నుండుటవల్ల ఆ కార్యమును పెట్టెయెత్తుట సాగించుటకు కూడ శత్రువుకు వీలుకలుగుటలేదు. అప్పుడప్పుడు శత్రుసైనికు గుంపులుగా బోట్లపైన యెక్కి సిసిలీకి ప్రయాణము చేయుటకు సాహసించుచున్నారు కాని వారిని బ్రిటిషు విమానములు సముద్రములో ముంచివేయుచున్నవి. ఈ ద్వీపకల్పములోని తన సేనలకు దిగ్బంధన పేర్పడుటవల్లను పలాయనావకాశముకూడ అలభ్యమగుటవల్లను చావో, బ్రిటిషువారికి ఖైదీలుగా చిక్కుటో రెండింటిలో ఒకటి శత్రువు తప్పదు.

లొంగిపోవు సూచనలు

ఇచ్చటి శత్రుసేనలు బ్రిటిషువారికి లొంగిపోయి యుద్ధము విరమించుటకు సిద్ధమగుచున్నట్లున్నవి.

హమ్మామెటును వదలిన శత్రుసేన 18 మైళ్ల ఈశాన్యమున జెనీవిచవనులో క్రిక్కిరియుచున్నది.

జాఫ్రావన్ ప్రదేశమున జర్మనులు లొంగిపోయిరి

ఉత్తర ట్యూనీసియా దక్షిణప్రాంతమున జాఘువన్ ప్రదేశమున ఫ్రెంచివారికి జర్మను ఆయుధములు సమర్పించి తాము ఎట్టి మరణలు కోరకుండ లొంగిపోయిరి. ఆయుధసామగ్రి యారత్తు తమకు సమర్పించవలెననుట, ఫ్రెంచివారు పెట్టిన ముఖ్యమైన షరతు. యుద్ధము చాలించుటకు త్వరపడుచున్న జర్మను లావరతు ఒప్పుకొనుటలో ఎట్టి ఆలస్యమును చేయలేదు.

మొత్తం లక్షమంది శత్రుసైనిక ఖైదీలు

ఖైదీలుగా పట్టుబడిన శత్రుసైనికుల సంఖ్య లక్షకు తక్కువయుండదు. ఇంకను ఖైదీలను కొందరిని లెక్కింపవలెను.

1940 మండి ఇంతవరకు మిత్రసైనికులు ఖైదీలయిన శత్రుసైనికులు తక్కువ పక్షము నాలుగులక్షల డెబ్బదియారువేల. వీరిలో 2 లక్షల 84 వేల మంది ఇటాలియనులు.

విమానదాడులు

మిత్రవిమానములు సిసిలీలోని సాలెర్నో మైలో బొరిడ్జోలమీదను పాంటిలేరియా దీవిమీదను బాంబులు వేసి వచ్చెను.

అక్షసైనిక నాయకులు రోమునకు వచ్చారు

లండను, మే 11:—

ఉత్తరాఫ్రికాలో అక్షసైన్యాధిపతులైన అర్నిం, మెస్సీగార్డ్ విమానంలో ఆదివారం నాడు రోమునకు వచ్చినట్లున్నూ, సోమవారం అర్నిం జపానుకా హిట్లరు మకాంకు వెళ్లినట్లున్నూ రోమువార్త తెలుపుతున్నది.

ట్యూనిసియా అనంతరం సిసిలీ ఆక్రమణ

ఆఫ్రికా విజయాలపై ప్రముఖుల అభిప్రాయాలు

వాషింగ్టన్, మే 11:—

అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళ శాఖామాత్యులను కర్నల్ నాక్స్ గారు ట్యూనీసియా విజయఫలితముగా మధ్యధరా సముద్రములో మిత్రనౌకాదళమునకు ఏ విధముగా మారులేకపోవుచున్నదియు, శత్రుయుద్ధనౌకలు మధ్యధరాసముద్రములో ఏ విధముగా ఇక తలయెత్తజాలనిదియు వివరించుచు ఇట్లు చెప్పిరి:—

"ట్యూనీసియా విజయముతో, ఉత్తరాఫ్రికా మధ్యధరాకోస్తా యావత్తు మిత్రవశమైనది. కనుక ఇక యీరోపు మధ్యధరాకోస్తానుండి మాత్రమే శత్రు యుద్ధనావలు విమానములు విజృంభించవలెను. అట్టి పని కొనసాగనేరదు. మధ్యధరా సముద్రము యొక్క రెండుకోస్తాలు చేతిలోనున్నరీతి వేరు.

సిసిలీ ఆక్రమణ సంకేతముఖ్యము

సిసిలిని వెంటనే మిత్రసేనలు ఆక్రమించవలెను. అక్కడ జర్మనులుగూడు తొలగినవో ఈ సముద్రముపై జర్మనుల ఆధిపత్యమునకు స్వస్తిచెప్పినట్లే.

మిత్రసేనలకు దగ్గరసప్లయి మార్గము

మధ్యధరా సముద్రమీదుగా ఉత్తరాఫ్రికా మధ్యప్రాచ్యములోని మిత్రసేనలకు సప్లయిలును సైనికసహాయమును చేగుటసులభము. ట్యూనీసియా విజయఫలితముగా ఈ మార్గము మిత్రసేనలకు లభ్యమైనది. ఇప్పుడు సప్లయిలు వచ్చుచున్న చుట్టుతోవ ఈ మార్గమునకన్న కొలది వేల మైళ్లు ఎక్కువ దూరము. దూరము తగ్గుటవల్ల మధ్యప్రాచ్యములోని మిత్రసేనలకు ఇదివరకు కన్న రెండింతల సప్లయిలు పంపుటకు వీలగును.

బ్రిటిషు అమెరికను విమానముల తోడ్పాటుతో బ్రిటిషు యుద్ధనావలు, సిసిలీ మండి ట్యూనీసియాలోని యుద్ధములకు సప్లయిలు కొనివచ్చు నారలను అరుసపెట్టి మంచివేసి మిత్రవిజయమున కత్యంతము సహాయపడినవి. అమెరికను యుద్ధనావలీ కార్యములో పాల్గొనలేదు."

హెూర్బర్టు మారిసనుగారు

లండను, మే 11.—

బ్రిటిషు దేశీయాంగమంత్రి హెూర్బర్టు మారిసనుగారిట్లు చెప్పిరి:—

"ఈ విజయము చాలా ఘనమైనది. ట్యూనీసియానుండి శత్రువును పూర్తిగా సెనలనొట్టుట కెక్కువకాలము పట్టదు."

పొంటిలేరియా శత్రువుకు నిరుపయోగము

బాన్ ద్వీపకల్పము తీరములచుట్టు బ్రిటిషు యుద్ధనౌకలు విమానములు నిరంతర సంచార మొనరించుచున్నను సమీపమున పొంటిలేరియాలో నున్న శత్రువు ఏమియు చేయగలుగుటలేదు. దీనిని బట్టి పొంటిలేరియా దీనిని శత్రువు ఉపయోగింపజాలకున్నదని తేటపడినది.

చర్చిలు సందేశం

లండను, మే 11:

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు, ట్యూనీసియాలోని మిత్రసేనలకు సర్వసేనాని యగు ఈసెన్ హావరుగారికి పంపిన సందేశము:—

"బ్రిటిషు సార్వభౌములు మీకుపంపిన అభివందనములతోపాటు నా అభివందనము లనుగూడ స్వీకరింపగోరెదను. ట్యూనీసియా విజయమునకు మీ తెలివితేటలు పునాదివేసెను. మీ నాయకత్వమున బ్రిటిషు అమెరికను ఫ్రెంచిసేనలు అత్యంతమగు ఐకమత్యముతో పనిచేసెను. బ్రిటిషువారు ట్యూనిసును అమెరికనులు బిజర్టా ను వశపరచుకొనుట, ప్రపంచ భవిష్యత్తునకు భయము లేదనుటకు గుర్తు."

అలెగ్జాండరు సేనానికి చర్చిలు పంపిన సందేశము:—

"ఈజిప్టులోని ఎల్ అలామీనునుండి ట్యూనిసువరకు బ్రిటిషు సేనలను నడిపించుటలో మాంట్గొమరీ గారును మీరును పాల్గొని నిర్వహించిన ఘనకార్యములు బ్రిటిషు సామ్రాజ్యచరిత్రలో చిరస్మరణీయము. ప్రథమ బ్రిటిషు సైన్యమును అష్టమ బ్రిటిషు సైన్యమును, పోటీలేమీద శత్రుసంహార మొనరించెను."

హిట్లరు ఎక్కడ?

లండన్, మే 11:— పశ్చిమదిశను హిట్లరెక్కడో ఒకచోటనున్నట్లు జర్మన్ వార్తా సంఘం నేడు ప్రకటించింది.

చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశము

యూరపు పైదాడికి కలశారాధన!

వాషింగ్టను, మే 11:—

బ్రిటిషు ప్రధాని చర్చిల్ వాషింగ్టనుకు విజయము చేశారని రూజ్‌వెల్టు కార్యదర్శి అర్లీగారు ప్రకటించారు:—

రూజ్‌వెల్టుగారు చర్చిల్ గారికి ఎదురేగి తీసుకవచ్చారనీ, రూజ్‌వెల్టుగారి అతిథిగా నేనుండటారనీ, బ్రిటిషు ప్రధానితో బాటు బ్రిటిషు సైనిక, నౌకా ప్రతినిధులు కూడా వున్నారని చెప్పారు. వీరు బ్రూకు ప్రభువు కూడా చర్చిల్ గారితో వాషింగ్టనుకు వచ్చినట్లు కెనడా బ్రాడ్ కాస్టింగు శాఖవారు ప్రకటించారు. తక్కిన వారి పేరులు ప్రకటించబడలేదు.

గొప్ప విషయం ప్రకటించబడును?

అంతర్జాతీయ ప్రాముఖ్యం కలిగిన గొప్ప విషయ మొకటి ప్రకటన చేయబడుతుందని వాషింగ్టనులో అందరూ నమ్ముచున్నారు. అదేమైందీ అధికారు లెవ్వరూ బయట పెట్టడంలేదు. గాని మిత్రసేనలు యూరపు పైన దాడి చేయటానికి ఈ చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశం కలశారాధన అని నమ్ముచున్నారు.

సమావేశపు టుద్దేశం

లండన్, మే 12:—

టునిషియా యుద్ధంలో మిత్రులు విజయించారు. కనుక, యూరపు దండయాత్రను గురించిన విషయాలు చర్చించటానికే చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశం జరుగుతున్నదని అనుకుంటున్నట్లు వాషింగటనులోని రాయిటర్ విలేఖరి రాస్తున్నాడు. టునిషియా విజయం జరిగిన ఇంతలోనే ఈ సమావేశం జరగటం గమనించదగిన విషయం రూజ్‌వెల్టుతో మాట్లాడిన తర్వాత చర్చిల్ స్టాలిన్ తో సంప్రదించి, యూరపు దండయాత్రకు సమగ్రమైన మిత్రవ్యూహం ఏర్పరుస్తాడని అనుకుంటున్నారు. చర్చిల్‌తో వెంటవచ్చినవారు సైనిక ప్రవీణులే నని వాషింగ్టన్ ప్రకటన తెలియజేసి వుండటం చేతి, రాజకీయ, యుద్ధానంతర వ్యవహారాలు చర్చించటం ఈ సమావేశం యొక్క ఉద్దేశకాదని ఇందువల్ల నూచి సబడింది. యూరపుదండయాత్రకు ఈ సువ్వురూకలిసి సంప్రదించటం అత్యావశ్యకం. మాస్కోకు రాయబారిగా వెళుతున్న డేవిసుగారు రూజ్‌వెల్టుగారితో మాట్లాడి స్టాలినుకు ఒక సందేశం పట్టుకొన్నాడు. ఆ సందేశంలో విషయాలు డేవిసుగారికే తెలియవు. అని రూజ్‌వెల్టు అనటంచాత ఆసందేశం అంత ముఖ్యమైందని నమ్మబడుతున్నది.

చర్చాంశములు

లండన్, మే 12:—

జపానును ఓడించుటకు పూర్వము హిట్లరు నోడించు టవసరమను విషయమై బ్రిటిషు, అమెరికను యుద్ధతంత్రజ్ఞు లేకాభిప్రాయులై యున్నారు. మొదట హిట్లరు నోడించుతో బ్రిటిషు సామ్రాజ్య సేనలన్నియు పత్వరముగా దూరప్రాచ్యమునకు మరలింపబడునని యు, ఈ మధ్య జపానువారు అమెరికా బ్రిటనుల బలముల నెదుర్కొని అలసిపోవునట్లు సర్వ ప్రయత్నములు గావింపబడునని యు చర్చిలు వాగ్దానము గావించియున్నాడు. ఈ విషయము రూజ్‌వెల్టు-చర్చిలు సమావేశములో చర్చకు రావచ్చును.

అట్లాంటికు యుద్ధము

అట్లాంటిక్ మహాసముద్రమందు కిరువైపుల జరుగుచున్న యుద్ధప్రక్రియలను సమన్వయము చేయు విషయమును గూడ సభలో చర్చకురావచ్చును. ఇట్టి సమన్వయ మిదివరకే బాగుగా జరుగుచున్నది. పరిస్థితులు మిత్రమండలి వారికి అనుకూలముగా నున్నవని ఈ సభవల్ల తెలిసికొననగును. ప్రెసిడెంటు ఆహ్వానము పైనను ఈ సభ అమెరికాలో జరుగుచున్నది. నిరంతర ప్రయాణములవల్ల ప్రెసిడెంటు రూజ్‌వెల్టు బడలిక జెందియుండుటచేత సభ అమెరికాలో జరుగుచున్నదని తలపవచ్చును. రూజ్‌వెల్టుగారును, చర్చిల్ గారును ప్రియమిత్రులనుటచే, మరియొకసారి కలిసికొనుటకు వారెంతయు సంతసించెదరు. చర్చిలుగారు కామన్స్ సభకు రాకపోవుటచేత ఆయన అన్యదేశమునకు వెళ్లెనని యూహింపబడెను. ఐనను రహస్యము జైటికి పొక్కకుండ చేసిరి. చర్చిలు పర్యటనముల విషయమై జర్మనులు కేవలము కల్పనా కథలు చెప్పదొడగిరి. చర్చిలు కెయిరోలోనో, మాస్కోలోనో వుండవచ్చునని జర్మనీవారు నేటి రాత్రి ఊహించిరి.

నాల్గవసమావేశం

ఇప్పుడు చర్చిల్, రూజ్‌వెల్టు గారికి జరుగుచున్న సమావేశము నాల్గవసమావేశము రష్యా-పోలెండు దేశముల సంబంధములును, జనరల్ జీరా-డీగాలు సంబంధములును ఈ సమావేశములో చర్చకు రావచ్చును. మాస్కోకు జాన్ డేవిస్‌గారు వెళ్లు విషయము, గూడ చర్చకు రావచ్చును. సోవియటు రష్యాలో నిదివరకు అమెరికను రాయబారిగానుండిన డేవిస్ గారు మాస్కో వెళ్లుచుండుట చేత, స్టాలిన్-రూజ్‌వెల్టు సమావేశము జరుగు నవకాశమున్నట్లు గూడ తలపబడుచున్నది. రెండు ప్రభుత్వములవారికి సంబంధించిన అన్ని విషయములను విశాంటుగారు బ్రిటిషుప్రభుత్వమునకు, హాలిఫాక్సుప్రభువు అమెరికాప్రభుత్వమునకు తెలుపుచునే యున్నారు. సాధ్యమైనంత వరకు ప్రెసిడెంటు రూజ్‌వెల్టు, చర్చిలు, ఉభయులు సైనికవ్యూహరచనా విధానము పైనే దృష్టి కేంద్రీకరింతురని తలంపవచ్చును.

కేవలం సైనికవ్యూహానికి సంబంధించిందే!

లండన్, మే 11:—

చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశం కేవలం సైనిక వ్యూహ రచనకు సంబంధించిందే ననీ, సందర్భానుసారంగా రాజకీయ చర్చ లేవైనా జరిగితే జరగవచ్చుననీ, అమెరికా బ్రిటనుల మధ్య పరిష్కారం కావలసిన ప్రధాన రాజకీయసమస్య లేవీ ప్రస్తుతం లేవని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

లండన్‌లో రాయిటరు ప్రత్యేకవిలేఖరి చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశాన్ని గురించి వ్రాస్తూ, ఉత్తరాఫ్రికా సంరంభ సమాప్తి తరువాత జరగవలసిన ముందు కార్యక్రమాన్ని గురించి చర్చిల్ రూజ్‌వెల్టులు చర్చిస్తారనీ, కాసబ్లాంకా సమావేశంలో తీర్మానించబడిన ప్రణాళికను పునర్విమర్శచేసి, విపరిణామాలల్లో జరగవలసిన కార్యక్రమాన్ని చర్చించవచ్చునని అంటున్నాడు.

కామన్సు రహస్య సమావేశం

లండను, మే 11:—

కామన్సుసభవారు రహస్య సమావేశం జరిపిరి. విదేశాంగ కార్యదర్శి ఆంథోనీ ఈడెనుగారు సభవారికి తాము చేయదలచిన ప్రకటన బహిరంగంగా చెయ్యటానికి వీలులేదన్నందున రహస్య సమావేశం జరిగింది.

రష్యాయుద్ధం:

మాస్కో రంగమున రష్యను విజృంభణం

ఓరెలునుండి బయలుదేరు సూచన

మాస్కో, మే 11:—

మాస్కోకు దక్షిణమున ఓరెలుప్రదేశమున ఏరోజునైనను గొప్ప యుద్ధము బయలుదేరవచ్చును. రష్యనులు శత్రువుపై పడుటకు సర్వసిద్ధముగా నున్నారు.

ఓరెలువై నిరంతరమగు విమానదాడులు

ఇంకుకు ఉపక్రమణికగా పదిరోజులనుండి ఓరెలుపైన సోవియటు విమానములు జరుపుచున్న దాడులకు విధి విరామములేదు. ఓరెలులోని జర్మను సేనలకు సప్లయిలవచ్చు నాలుగురైలుమార్గములు పరియైనస్థితిలోలేవు ఈ నాలుగింటిని రష్యను వైమానికులు ఖరీంతోపాడు చేయుచున్నారు. బ్రియాన్స్క్-ఓరెలు నుగ్యాప్రదేశముకూడ సోవియటు వైమానికుల నిత్యవిహారమునకు గురియగుచున్నది.

యూక్రేను రంగం

యూక్రేములో డాన్‌టెట్జుతీరమునద్ద గల ఇజియం బార్వెంకోవోలలోని శత్రుస్థావరములమీద కూడ బాంబులవర్షము కురిసెను.

కాకసస రంగం

కాకససులో క్యూబాన్ ప్రదేశమున నవరాసిస్కుకు ఈశాన్యమున జర్మను దుర్గశ్రేణులు బాంబులవల్ల ఫిరంగి గుండ్లవల్ల క్రమముగా నాశనమగుచున్నవి.

క్యూబాన్ ప్రదేశమున జర్మనులు స్థిరపడి యున్నచోట్ల వెనకరష్యనులు సేనను దింపుచున్నట్లు జర్మను వార్తాసంఘము ఒప్పుకొన్నది.

రాస్టావు దెబెయిస్కులపైకి వచ్చిన రెండుమందల జర్మను విమానములలో 56 కూలెను.

'మధ్యవర్తిత్వం మాకక్కరలేదు'

కామన్సులో ఈడెను ప్రకటన

లండన్, మే 11:—

శత్రువు దేమరతుగా లొంగిపోవటమే మిత్రరాజ్యాల సంధిమరతులని ఈడెనుగారు ప్రకటించినప్పుడు కామన్సుసభ్యులు హర్షధ్వానాలు చేశారు. తాను మధ్యవర్తిత్వం చేస్తానని ఫ్రాంకోనేవాని చేసిన ప్రకటనను మీరు గమనించారా అని కామన్సుసభ్యులు ఈడెనుగారిని అడుగగా 'మధ్యవర్తిత్వాన్ని గురించి మాకేమాత్రం శ్రద్ధలేదు. శత్రువు 'త్వమేవ శరణం మమ' అని లొంగిపోవటమే మాకు కావలసింది. అని రూజ్‌వెల్టుగారు చేసిన ప్రకటనను నేను గౌరవిస్తున్నాను." అని ఈడెనుగా రన్నారు.

మిత్రవిమానదాడుల తీక్ష్ణత

సిసిలీ పాంటిలేరియాలపై నూర్లకొలది మిత్రవిమానాలు

లండను, మే 11:—

ట్యూనీసియా సమీపమునగల పాంటిలేరియాపైన నూరు మిత్రవిమానములు దాడి సాగించెను. మెస్సీనా ఆలెస్సీలు గూడ బాంబుదెబ్బలు తిన్నవి. సిసిలీలో పాలెర్మోపై 400 అమెరికను విమానములు పగటిపూట హాజరై 3 నావలతో సహా రేవులో ఒక భాగమును నేలమట్ట మొనరించెను.

సిసిలీలోని మర్సాలా మీదకు నూరు ఫైటరువిమానముల రక్షణతో జాంబరు విమానబృందము చనుదెంచి రైలుస్టేషను ప్రదేశమును సాంతము నాశనముచేసెను.

వసిఫికరంగం:

వాషింగ్టను, మే 11:—

అమెరికా సం. రా. విమానాలు న్యూజార్జియా దీవిలోని ముండాయుద్ధమున్నూ, వంగదీవివిమానమునున్నూ జపానుకేంద్రాలమీద బాంబులు వేసినవని నౌకాశాఖ ప్రకటన తెలియజేస్తున్నది.

ఉ. ఆఫ్రికా విజయము

కామన్సులో ఆట్లీసమీక్ష

లండన్, మే 11:—

విదేశాంగమంత్రి ఈడెనుగారి ప్రకటనను వినుటకై కామన్సుసభవారు రహస్యముగా సమావేశమైనమీనట యుద్ధపరిస్థితుల విషయమై డిప్యూటీ ప్రధాని మేజర్ అట్లీగారిక్రింది ప్రకటన గావించిరి:—

ఉత్తర ఆఫ్రికాలో మనపక్ష గొప్ప విజయము చేకూరినది. మిత్రమండలివారికి కలిగిన బ్రహ్మాండమగు విజయము మన మిత్రులకు మాత్రమేగాక మన క్షేమాభిలాషులగు ప్రపంచ ప్రజలందరికిని అపరిమితమైన సంతసము చేకూర్చినది.

సైనికులకు కృతజ్ఞత

ఉత్తర ఆఫ్రికాలో జరిగిన యుద్ధసన్నివేశములను వివరముగా చెప్పవలసిన, సేనానాయకులనుండి సమగ్రమగు నివేదికలు చేరువరకు ఈ పని ఆగియుండవలెను. ఐనను, ఈ మన ప్రథమ సమావేశమున శత్రువులను ట్యూనిస్, బిజర్టాలనుండి తరిమివేసి అక్షరాజ్యముల సేనలకు ప్రబలమగు పరాజయము కలిగించిన సేనలకు కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచుంటయు సమంజసము. జనరల్ ఈసెన్‌హోవరుగారి సేనలను జనరల్ ఎలెగ్జాండరుగారి సేనలును పరస్పర సహకార భావమున మెలంగుటచేతను, సామ్రాజ్యసేనలు ఫ్రెంచిసేనలు బ్రిటిషు అమెరికను సేనలు అత్యంత ధైర్యసాహసములతోను, దృఢసంకల్పముతోను, నైపుణ్యముతోను పోరాడుటవల్లను ఈ విజయము చేకూరెను. ఉత్తర ఆఫ్రికాలో యుద్ధరంగము 100 మైళ్ల పర్యంతము విస్తరించియున్నది. దుర్గమమైన కొండలతో నిండియున్నది. అవిగాక ఉత్తర ఆఫ్రికాలో అనేకదేశముల సైనికులు పోరాడుచున్నారు. ఈ పరిస్థితులలో గొప్పసేనల యుద్ధప్రక్రియలను సమన్వయము గావించుటెంత కష్టమో ఊహించుకొనవచ్చును. ఐనను, ఈ మహాపోరాటములో అమెరికను, బ్రిటిషు, ఫ్రెంచి, మెట్రోపోలిటన్, కలోనియల్, న్యూజిలాండు, భారత సేనలు తమతమ నిర్ణీత కార్యములను ప్రశంసనీయముగా నిర్వర్తించి మనకు విజయలక్ష్మిని చేకూర్చిరి. సేనానాయకులు సైపుణ్యమును, ఉత్తేజకరమగు నాయకత్వమును ప్రదర్శింపనిచో, సైనికులందరు పరస్పర సహకార భావముతో పోరనిచో ఈ విజయము లభ్యమయ్యేదికాదు.

సేనానాయకత్వ, విమానసహకారభావము

ఈ యుద్ధములో సేనలు, నౌకాదళములు, విమానదళములు పరస్పరసహాయము గావించుకొనెను. మిత్రమండలి విమానములు సేనలకు తోడ్పడెను. శత్రువుల రాకపోక మార్గములను విధ్వంసము గావించెను. ఉత్తర ఆఫ్రికాలో విమానబలాధిక్యత మనకు కలుగునట్లుచేసెను. ఈ యుద్ధసమయమున శత్రువిమానములు చేసిన దాడులకంటె మన విమానములు నాల్గురెట్లు దాడులు గావించెను మన నౌకాదళము బ్రిటను, అమెరికాలనుండి ఆఫ్రికాకు బోవు రహదారులను నిష్కంటకముగా చేయుట మాత్రమేగాక, శత్రునౌకలను, విమానములను ధ్వంసముచేసెను. సిసిలీ జలసంధిగుండ శత్రువు తన సైన్యములకు పంపుసహాయము ఆఫ్రికా చేరకుండచేసెను. ఎయిర్ మార్షల్ టెడ్డర్ గారును ఆడ్మిరల్ కన్నింగ్‌హాం గారును వారిక్రింద పనిచేయు వివిధజాతుల వారును మిత్రమండలివారికి గొప్పసేవ చేసిరి.

టునీసియాలో మంద యుద్ధగతి

టునీసియాలో యుద్ధము క్రమంతముగా జరుగుచున్నందుకు కొందరు ఆతురత జెందుచుండిరి. టునీసియాలో స్థితిగతు లెంత కష్టముగానున్నవో తెలియకపోవుటవల్ల ఇట్టి ఆతురత కలిగెనని చెప్పవలెను. శత్రువు బలీయమగు దుర్గముల నాక్రమించుకొనియుండెను. బ్రిటిషు, ఫ్రెంచి, అమెరికను సేనలు ఘోరముగా పోరాడిన మీదటనే ట్యూనిస్, బిజర్టాలు మన స్వాధీనమయ్యెను. ఉత్తరమున అమెరికనులును, మధ్యరంగమున మనసేనలును శీఘ్రముగా ముందుకు వచ్చుటవలన బిజర్టా, ట్యూనిసులను పట్టుకొనగలిగియ్యెను. 100 మైళ్ల యుద్ధరంగములో నసీకచోట్ల ఘోరయుద్ధము జరుగుచుండుటచే తిజనరల్ ఎలెగ్జాండరు సేనలను కేంద్రీకరించినతావున జర్మనులు ప్రతిఘటింపజాలకపోయిరి. జనరల్ మాంట్‌గోమరీగారున్న ప్రాంతములో యింత గొప్ప యుద్ధములు జరుగకపోయినను, మరుగుగా యుద్ధము జరుగుచునే యుండెను. శత్రువు నాటిన మందుగనుల మూలకముగా ఘోరయుద్ధము ఆలస్యమయ్యెను. 8 వ సేన పశ్చిమభాగమున 19 వ ఫ్రెంచిదళము, జాగ్‌హవు పట్టుకొను ఉద్దేశ్యముతో దాడి గావించెను. మధ్యరంగమున జనరల్ ఎలెగ్జాండరు తన సేనలను జాగ్రత్తగా బలపరిచియుండుటచే, శత్రుసైన్యములు ఆయవధాటికాగలేక పోయెను. మనసేనలు శత్రువుల నోడించి ముందుకుబోయిరి.

బుధవారము మధ్యాహ్నము జనరల్ అండర్‌సన్‌గారు జేబెల్ దా అకవాజ్ అను కొండను పట్టుకొని, ట్యూనిస్‌కోడ్డుమీద నున్న ముఖ్యలక్ష్యముల మీదకి బోయెను. ఈ విధముగా మిత్రమండలి సేనలన్నియు ఘోరముగా పోరాడి శత్రువును తరిమివేసెను. ట్యూనిస్ నగరవాసులు సంతోషముతో కేకలు వేయుచుండ, ట్యూనిసు ప్రవేశించిరి. ఫ్రెంచివారు ట్యూనిసుపై త్రివర్ణపతాక నెగురవేసిరి. మనసేనలు ప్రవేశించినసమయమునే ఆమెరికను సేనలు గూడ దుర్గమమగు కొండమార్గములగుండ ముందుకు వచ్చి ట్యూనిస్ చేరెను. మే 10 తేదీన పోరాటము ఆగిపోయెను.

యుద్ధవిరామనిబంధనకై జర్మనుసేనాని ప్రార్థన

యుద్ధవిరామము జరుగవలెనని ప్రార్థించుచు జర్మను సేనాధిపతి సందేశమంపెను. జర్మనులందరు మరణులేకుండ లొంగిపోవుదో యుద్ధము నిరమింపబడునని మన సేనాధిపతులు కబురుచేసిరి. జర్మను లీ షరతుకు అంగీకరించిరి. (హర్ష భ్యాసములు)

50 వేల ఖైదీలు

మే 6 తేదీ నుండి మిత్రమండలివారు దాదాపు 50 వేలమంది ఖైదీలను పట్టుకొనిరి. వీరిలో నత్యధిక సంఖ్యాకులు జర్మనులు. ఖైదీలసంఖ్య నానాటికి హెచ్చుచున్నది. మన వశమైన ఖైదీలలో కల పొన్జర్ డివిజను కమాండరు, ఆఫ్రికాకోలు అర్డిలకీ దళాధిపతి (శతఘ్నిదళము) విమాన విధ్వంస శతఘ్ని దళనాయకుడు మున్నగువారు కలరు. పోగాట మిక్కడు సమాప్తమైనది.

మిత్రమండలి నష్టములు

ఈయుద్ధములో మన మొదటి సేనలో 1200 మంది నష్టమైరి. అనగా ఏప్రిల్ 17 తేదీ నుండి ఈ సేనలో గాయపడినవారితోను, కనబడనివారితోను సహా మొత్తం 8400 మంది నష్టమైరి. శివ సేనలో ఏప్రిల్ 20 నేడు నుండి మే 8 తేదీ వరకు 2400 మంది కి కొంచెముపైగా నష్టమైరి.

అక్షరాజ్యములు ప్రతిఘటించు నవకాశములేదు

చెల్లాచెదరైన జర్మను సైనికులు ఇంకను కొన్ని ప్రదేశములలో ప్రతిఘటించుచున్నారు. కేప్‌బాన్ పెనిన్సులా ఉత్తరతీరములద్దనున్న హమ్మామ్‌లీఫ్‌వద్దను, మన ఎత్తిమిదవ సేనయున్న ప్రదేశమునను అక్షరాజ్యముల ప్రతిఘటన బలీయముగానున్నది. కాని కేప్‌బాన్ పెనిన్సులా తట్టుమీద పురోగమనము సంతృప్తికరముగా నున్నది. నిన్న మనవాయ సాలిమెనును, గ్రాంబాలీమును పట్టుకొనిరని తెలిసినది. మన టాంకులు ముందుకు పోవుచున్నవి. ఇంతవరకు యుద్ధము సవ్యముగానే జరుగుచున్నది. ఉత్తరఆఫ్రికాలో పెద్దపట్టణములుగాని రేవులుగాని అక్షరాజ్యములకు లేకపోవుటవల్లను ఒక్క కేప్‌బాన్ పెనిన్సులా మాత్రమే వారిచేతులలో నుండుటవల్లను అక్షరాజ్యములవారు జయప్రదముగా ప్రతిఘటించుటలేక తప్పించుకొనిపోవుట దుర్ఘటము. వారి పురోభాగమున విజయలక్ష్మిని చూరగొన్న మనసైనికులున్నారు. వెనుకభాగమున మనసాయుధదళములును విమానదళములును పనిచేయుచున్నవి. పైన విమానములు బాంబులను నష్టపరచుచున్నవి. ఇట్టి స్థితిలో ఉత్తరఆఫ్రికాలో చారు ప్రతిఘటించుట దుర్ఘటమని తలపవచ్చును. ఈమహా విజయమునకు తోడ్పడిన అందరికి మరల వందనము లర్పించుచున్నాను.

రోమెల్ సేనాని ఆరోగ్యం

లండన్, మే 11:—

జర్మన్ హైకమాండు ఈ ప్రకటన చేసింది:—టునిషియా యుద్ధంలో రోమెల్ సేనాని ఆరోగ్యం క్షీణించింది ముసోలినీ శిఖార్నుపైని హిట్లరు రోమెలును గేబిసు దగ్గరకు రావటంతోటే జర్మనీ వచ్చేయ్యమని ఉత్తరవు చేశాడు. 1943 మార్చి 11 తేదీన రోమెల్ హిట్లరు మకాంకు వచ్చి హాజరైనాడు. రెండేండ్లు రోమెల్ చేసిన సేవలకు గాను హిట్లరు అతనిని గొప్పగా సత్కరించాడు.

ప్రస్తుతం రోమెల్ సేనాని ఆరోగ్యం తిన్నగానేవున్నది. పూర్తిగా కోలుకున్న తరువాత హిట్లరు రోమెలుకు మరొక పని అప్పజెప్పుతాడు.

సోఫియాలో సైనికశాసనమా?

ఇస్తాన్‌బుల్, మే 11:—

సోఫియాలో బల్గేరియన్ ప్రభుత్వ శాంతిని చేకూర్చివిధంలో జర్మను సైనికశాసనాన్ని అమలు జరుపుతారని రిబ్బన్‌ట్రాపు హెచ్చరించినట్లూ జర్మనీలోని బల్గేరియామంత్రి బోరిసుంజతో ఈ విషయమై సంప్రదిస్తున్నట్లూ తెలుస్తున్నది.

అమ్మకము

20 B. H. P. రష్టన్ హార్స్‌పవర్ ఆయిల్ ఇంజను - (స్టవ్) 'యల్' క్లాసు మంచి స్థితిలో ఉన్నది.
నెం. 2 ధాన్యము హుల్లరు - అమ్మకము కు సిద్ధముగా యున్నది.
రపిప్రెస్, కాకినాడ.

అమ్మకము

డోరియా రేకులు (కొద్దికాలమే వాడబడి, మంచిస్థితిలోయున్న రకం), స్క్రూ & ఆంగ్లర్స్, అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. వివరములకు:— Kamasastry — సుంటూరుకు, అడ్డంగా, ఆఫర్లుపంపవలెను."

వేలం నోటీసు

స్టాండర్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క నిశాఖపట్టణం, జయనగరం బ్రాంచీల డిక్రీలు, లెఖ్ఖల స్తకాలలోని బాకీలు 1943 సం॥ మే 20 తేదీ రువారం ఉదయం గం. 11 లకు, విశాఖపట్టణంలోని వకీలు ఎం. సుబ్బారావుగారి ఫీసునందును, 1943 సం॥ మే 22 వ తేదీ వివారము సాయంత్రం గం. 4 లకు, విజయనగరంలోని వకీలు వి. నరసింగరావుగారి ఫీసునందును, ఆఫీషియల్ లిక్విడేటర్లచే వేలంలో అమ్మబడును.
ఇతర వివరములకు, ఆఫీషియల్ లిక్విడేటర్లు, రీ, తంబుచెట్టిపేటి, జి. టి. మద్రాసునకు వ్రాసుకొనుడు.

భూములు వేలం నోటీసు

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకా మండపల్లి, అప్పాపురం చినుకోటి గ్రామములలో మాకు ఉండుచున్న మాగాణములున్ను, పాటిమన్ను డిబ్బయున్ను కలూరు గ్రామంలోని ధాన్యం మిల్లుదగ్గర 5-5-48 తేది ఉదయం 9 గంటలకు బహిరంగముగా మేము స్వయముగా వేలం వేయుచున్నాము.

వేలంపాట షరతులు

1. వేలంపాటలో పాల్గొనువారు రు 100 ధరావతుకట్టి పాట పాడవలెను.
2. పాట కొట్టివేయబడిన వెంటనే పాట మొత్తంలో నాలుగోవంతు సొమ్ము వెల్లించి అగ్రిమెంటు వ్రాయించుకొనవలెను.
3. పాట తేదీలు గాయితు నెలరోజుల లోపల పాటదారు తన స్వంతఖర్చులతో రుజువుదస్తావేజు వ్రాయించుకొని మిగతా డబ్బు వంతులు సొమ్ము వెల్లించవలెను.
4. పాట నిలుపుదల చెయ్యడం, కొట్టివేయడం, హక్కు మాయంచే యుంచుకోవడమైనది.
5. క్రయదస్తావేజులు రిజిస్టరీ ఆయిన వెంటనే భూములు స్వాధీనం చేయడమవుతుంది.
బలభద్ర రామకృష్ణయ్య,
మున్న సత్యనారాయణమూర్తి,
ఏలూరు 9-5-48

EDUCATIONAL

వేంకటేశ్వర సంస్కృత పాఠశాల
తిరుపతి
ప్రముఖులుగా తెలియజేయునదేమనగా, 1948 జూలై 4-వ తేదీని ఆరంభమగును - శిరోమణికి అద్వైత వేదాంతము, న్యాయము, వ్యాకరణము, సాహిత్యము బోధింపబడుచున్నవి. వైదిక విశిష్టాద్వైతులకు బోధించుటకు నేర్పాట్లు చేయబడుచున్నవి. విద్యార్థులకు 7-B- నియమము అనుసరించి, యాంధ్రము బోధింపబడుచున్నది. తెలుగు ఎంట్రెన్స్ పరీక్షకు కూడ పాఠములు చెప్పబడుచున్నవి. తెనుగుతో పాటు ఇంగ్లీషు పరీక్షలకు పూర్తిచేసినవారు కాని, ఇంటర్ పంచకావ్యములను చదివినవారు కాని ఇంటర్మీడియట్ కళ్యాలో చేర్చుకొనబడుదురు. ఆసక్తులైన పేద విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయబడును. కళాశాలలో ప్రవేశ గోరువారు కళాశాలాధ్యక్షులు నుండి దరఖాస్తు ఫారములను తెప్పించుకొని జూలై 10 తేదీ లోపుగా దరఖాస్తులను వారికి పంపవలయును. ఆలస్యముగా వచ్చిన దరఖాస్తులు పరిగణించరు చేయబడవు.
తిరుపతి, 5-5-48. } బి.వి. శ్రీహరి రావునాయుడు, కమీషనరు.
తిరుమల తిరుపతి దేవస్థానములు

లోటస్
కాలపు గమనమును గూడ అపుమాపుటలో అద్వితీయమైనది. ఇండియాలో అంగటను సుప్రసిద్ధవైద్యులు వాడబడి, యోగ్యతాపత్రములు పొందినది. ఆహారనిర్బంధము లేమియూ లేవు. సెల్ బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)
PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.

గంటలపంచాంగం

స్వభాను నం॥ వైశాఖ శు॥ నవమి
1943 నం॥ మే 13 గురువారం
సూ॥ న తె 4-7 ముఖ రా 8-28 వర్జ్యం ఉ 7-18 ల 9-3 కు.
శు॥ దశమి మే 14 శుక్రవారం
సూ॥ ద తె 5-24 పుష్ప రా 10-27 దేవ వర్జ్యం ఉ 6-52 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ శు॥ అష్టమి
బుధవారము

వాషింగ్టను సంప్రదింపులు

టుసీసియా యుద్ధము ముగిసినది. బాన్ ద్వీపకల్పము నందు గూడ ఎక్కువకాలము ప్రతిఘటించజాలమని, జర్మను అధికారులే అంగీకరించుచున్నారు. ఖైదీలుగా చిక్కు శత్రు సైనికుల లెక్కపెట్టకొనుట కంటె మిత్రసేనల కిక నక్కడ ఎక్కువ పని యుండదు. అట్టిచో ఇకముందు మిత్రరాజ్యముల యుద్ధ కార్యక్రమ మేమి? ఐరోపాలో రెండవ రంగము నెచట నెలకొల్పెదరు, ఎపుడు ప్రారంభించెదరు. శత్రువుల యుద్ధవ్యూహ మేమి? అను ప్రశ్నలు ప్రతివారికిని కల్గుచుండుట సహజము.

ఈ విషయముల చర్చించుటకే, చర్చిలు ప్రధాని వాషింగ్టను నగరమునకు ప్రయాణమై వెళ్లెను ఐరోపాలో రెండవ రంగము నీ వత్సరమే ఆరంభించి తీరవలెనని కాసాబ్లాంకా సమావేశమునందే నిశ్చయింపబడెను. టునీసియా యందు తలవని తలంపుగా జర్మను ప్రతిఘటన అధిక మగుటచే కొంత కాల మాగవలసివచ్చెను గాని, మొరాకో ప్రాంతమువలె టునిసియా గూడ నిర్నిరోధముగ నపుడే వశమైయున్నచో, ఇదివరకే ఐరోపాలో మిత్రమండలి సేనల దింపియుండవలసినది. ఈ యాలస్యమును కూడ దీసుకొనవలెననిన యెడల, మిత్ర రాజ్యముల కెక్కువ వ్యవధి లేదు. ఐరోపాదేశములలో దండయాత్ర జయప్రదము గావలె ననినయెడల, ఆ ప్రాంతములయందు దింపబడు సేనలు, శీతకాలము రాకపూర్వమే అనువగు స్థావరముల చేజిక్కించుకొనుటయే గాక వానిని బలపరచుకొనుటకు గూడ సావకాశముండవలెను. మిత్ర రాజ్యములు కొలది వారములలోనే దండయాత్రను సాగించిననే గాని అట్టి సావకాశము లభింపదు.

అంతియగాక ఈ దండయాత్రకు అపారమగు నౌకాబలమును విమానబలమును కావలసియున్నది. విమానబల ప్రాబల్యము లేది, నేటి యుద్ధములయందు విజయమెంత అసాధ్యమో టునీసియా పోరాటమున గూడ వెల్లడియైనది. ఐరోపాయందు దిగు మిత్రసేనలకి విమానబల రక్షణ మొసగుటకు, కేవలము విమానవాహక నౌకలపై నాధారపడియుండి లాభము లేదు. ఈ పోరాటములకు గావలసిన వేలకొలది విమానములను ఈ నౌకలపైనవే చేర్చుకొనుట చాలకష్టసాధ్యమగునని, శత్రులు కటుల గాచు, ఐరోపాయం దే ప్రాంతమునకైనను కావలసినన్ని విమానముల కేంద్రీకరించుటకు వారికి పెక్కు సౌకర్యములు కలవు. అందుచే బ్రిటిషు-అమెరికాబలముల మధ్య విదివరకు కంటె యెక్కువ సహకార మవసరము.

బ్రిటను - అమెరికా లిపుడు సంప్రదించు కొనవలసినది కేవలము యుద్ధ కార్యక్రమమును గురించి మాత్రమే గాదు. అంతకంటెను గూడ ముఖ్యమగు రాజకీయ సమస్యలు చాలకలవు. బ్రిటను అమెరికాలు బాల్కను లలో సేనల దింపుట, సోవియటు రష్యా కెంతవరకు సమ్మతమో దెలుపుట కష్టము. ఇదిగాక, పోలెండు - సోవియటు ప్రభుత్వముల కిటీవల నేర్పడిన వివాదము గూడ మిత్రరాజ్యములయందు రాజకీయ మగు అన్యోన్యత చాలతక్కువగ నున్నదను అభిప్రాయమునకు తావొసగుచున్నది. పోలండుతో మైత్రినే వాంఛించుచుంటినని యు, పోలండు బలసంపన్నమైయుండుటయే తమ వాంఛితమని యు స్టాలిను గావించిన ప్రకటన ఈ విభేదముల కొంతవరకు నగ్గించెను. కాని పూర్తిగ తొలగింపలేదు. శత్రులపై ఐరోపాలో యుద్ధచర్యలు జయప్రదముగ సాగవలెననిన యెడల, ఈ విభేదములు తొలగి సంపూర్ణమగు నేకీభావ మేర్పడవలెను. లేనిచో ఫ్రాంకో సేనానివంటి తటస్థులద్వారా, అక్షన్యాయకులు, శాంతి ప్రసంగముల ప్రారంభించి మిత్రరాజ్యముల చీలదీసి సంధి ప్రయత్నముల సాగించుచునేయుందురు. స్పెయిను ప్రభుత్వాధ్యక్షుడు బహిరంగముగ నిప్పుడు సాగించుచున్న సంధి ప్రచారము గూడ వాషింగ్టనునందు చర్చింపబడు ననుటకు సందియము లేకు. కాని ఈ విషయమై బ్రిటను అమెరికా లిదివరకే నిశ్చయించుకొనినవి. ఇట్టి సంధిమాటల, మిత్రరాజ్యములు చెవిబెట్టవనియు, శత్రులు బేషరతుగా లొంగిపోవలెననియు రూజ్వెల్టు ప్రకటించిన నిశ్చయము నే మాత్రమును మార్చుకొనమని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెను నిన్న పార్లమెంటులో ధ్రువపరచెను. ఆ నిర్ణయమునం దెట్టి మార్పును నుండదు.

బ్రిటనుపై విమానదాడి

ఎక్కువ ప్రజానష్టము

లండను, మే 11:—
ఈస్టాంగ్లియా కోస్తాపైన 15 ఫాక్వెల్ఫ్ జర్మనువిమానములు నేడుదయం బాంబులు వేసినపుడు ఎక్కువ ప్రజానష్టము కలిగినట్లు తెలియుచున్నది. జర్మనువైమానికు లనిర్దాక్షిణ్యంగా వీధులలో ప్రజలపై మరఫిరంగిగుండ్లు ప్రయోగించిరి. ఒక యిల్లు కూలి 11 మంది బాలికలు మరణించిరి.

గోరింగు ముస్సోలినీ సమావేశము

మాస్కో, మే 11:—
జర్మనువిమానశాఖామాత్యులను గోరింగు రోమునకు వచ్చి ఇటలీనియంతయను ముస్సోలినీతో సంప్రతించి, ఇటలీలోని జర్మను సేనల సేనానులతో మాట్లాడుటకై నేపిల్సు పోయెనని రష్యనురేడియో బయటపెట్టెను. గోరింగు - ముస్సోలినీ సమావేశానంతరము ఇటలీప్రభుత్వము రహస్యముగా సమావేశమయ్యెను.

హెన్సు ఇంగ్లండుకు ఏం తెచ్చాడు?

లండన్, మే 11:—
రుడ్ల్ఫ్ హెస్ విమానంమీద స్కాట్లెండులో పడ్చిదిగినప్పుడు, 15,000 లపౌనల సెక్యూరిటీ బాండులను వెంట తెచ్చాడా? ఆడబ్బు ఆతనిపోషణకు, ఆతని కుటుంబపోషణకు ఖర్చుచేయబడుతున్నదా? అని కామన్సుసభలో ఈడెనుగారిని ప్రశ్నించారు.
హెస్ బ్రిటిషు సెక్యూరిటీలేవీ వెంట తెచ్చుకరాలేదనీ, ఆతనికుటుంబం ఇంగ్లండులో లేదనీ ఈడెనుగారు జవాబిచ్చారు.
హెస్ ఇంగ్లండులో పూర్వపు మరతులమీద దేశద్రోహి వాడనని ఈడెనుగారు మరొకప్రశ్నకు బదులు చెప్పారు. హెస్ వెంటతెచ్చిందల్లా కొన్ని మాగ్నోటులే అన్నారు.

ఆరఖాను రంగం

బూతిడాంగునుండి మిత్రసేనల ఉపసంహరణ

ఢిల్లీ, మే 11:—
బూతిడాంగ్‌నుంచి మన సైన్యాలు నిన్నరాత్రి పూర్తిగా ఉపసంహరించబడినవి. మాండ్వా - బూతిడాంగ్ రోడ్డుకు ఉత్తరంగా, అరేక ముఖ్య కేంద్రాలను నిరభ్యంతరంగా ఆక్రమించుకొన్నదని ఇండియన్ సైనిక విలేఖరి ఒకరు రాస్తున్నారు.
బూతిడాంగు ప్రాంతంలో ఇప్పుడు పోరాటం దాదాపు లేనేలేదు.
బూతిడాంగునుంచి చేరవేయటానికి వీలులేని యుద్ధసామగ్రిని మనవారు నాశనం చేశారు.

గస్తీచర్యలు

న్యూఢిల్లీ, మే 11:—
ఆరఖానురంగంలో నిన్నంతా గస్తీ వ్యాపారమే జరిగింది. బూతిడాంగ్-మాండ్వారోడ్డుమీద నున్న జపానుసైన్యాలమీద మనవారు తుపాకులు పేల్చారు.
బర్మాలో వుంతో రైలుస్టేషనుపైనా, ఆయుధాగారాలపైనా బ్లెన్‌హీము విమానాలు బాంబులు వేసినవి.
ప్రోము రైలుస్టేషను మీదను చుట్టుపక్కలనూ మనవారు నిన్న రాత్రి బాంబులు వేశారు. చాలామంటలు లేచినవి. మనవిమానాలేవీ నష్టంకాలేదు' అని ఇండియాకమాండు సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

వాటాంగువీరాద విమానదాడి.

ఢిల్లీ, మే 11:—
'అమెరికా విమానాలు బర్మాలో వాటాంగువద్దనూ, పెచ్చీవద్దనూ బాంబులు ప్రయోగించినవి. వాటాంగులో ఇంజనుషెడ్డు నాశనమైంది. పెచ్చీవద్ద కూడా రైల్వేకు చాలా నష్టం జరిగింది.
ఆస్సాం విమానాశ్రయాల నుంచి వెళ్లిన ఫైటరులు మిట్కీనాపా ప్రాంతంలో శత్రుసైన్య శిబిరాలను చిందరవందర చేసినవి. మిట్కీనాపాకు ఈశాన్యంగా 12 మైళ్ల దూరంలో పట్టణం యావత్తూ తగలడిపోయింది. ఇంకా ఈ పట్టణానికి అనేక చిక్కుల మంటలు లేచినవి. మన విమానాలకు గాని, వైమానికులకు గాని నష్టం లేదు అని మిత్రసైనిక ప్రకటన.

జర్మను నౌకాదళము తలయెత్త వచ్చును

లండను, మే 11:—
జలాంతర్గాములతోపాటు సముద్రపు మీద నడచు డిస్ట్రాయరు క్రూయిజర్ బాటిల్‌షిపు మొదలైన యుద్ధనౌకలను కూడ జర్మనీ బయటికి తీసుకొనునని యు వాటితో యుద్ధమునకు సిద్ధముగా నుండవలెననియు బ్రిటిషుకోస్తా నౌకాదళాధికారిగా నుండిన టోలీగారు హెచ్చరించిరి.

5 జర్మను జలాంతర్గాముల ముంపు

రహస్యాయుధ ప్రయోగము

[illegible] లండను, మే 11:—
అట్లాంటికు సముద్రములో మిత్రమండలి నౌకల నటకాయించు 5 జర్మను జలాంతర్గాములు ముంచబడినవి.
ఈ ఐదింటిలో ఒకదానిని ముంచుటకు మిత్ర యుద్ధనౌక ఒక రహస్యసాధనమును వినియోగించెను. ఐదుమాత్రమే కాక మరి కొన్ని జర్మను జలాంతర్గాములు కూడ మునిగియుండును.

హాంకాంగులో ఆర్జెంటైన కాన్సులు బర్తరపు

లండన్, మే 10:—
హాంకాంగులోని బ్రిటిషుమిత్రవైరి వీలపైన జపానువారు అత్యాచారాలు జరిపినారనీ, అమెరికావారి విమానదాడివల్ల టోకియో ప్రజల్లో భయోత్పాతం జనించిందనీ అర్జెంటైన్ కాన్సులు మ్యూనిజ్ ల్యాలేగారు అమెరికా సం. రా. లో మాట్లాడిన పేర్కొనుచేత, అతడు పదవినుంచి తొలగించబడ్డారు.

చైనా యుద్ధం:

సోభాంగువై బాంబులు

చుంకింగు: మే 7 తేదిన జపాను విమానాలు ఛాంగ్ అనే చైనాప్రదేశంపైన ఇష్టంవచ్చినట్టు బాంబులు వేసినవనీ, ఆ మరునాడు ఉదయం యింగ్లూ సరస్సుమీదుగా చైనాప్రాంతంలోకి ప్రవేశించటానికి జపానువారు ప్రయత్నించారనీ, చైనావారు ఈ ప్రయత్నాన్ని అరికట్టారనీ చైనా యుద్ధ ప్రకటన.
మే 8 తేది శత్రుసైన్యాలు నాన్‌షెన్ పట్టణంలో ప్రవేశించాయి. వీధుల్లో ఉభయ సైన్యాలకూ పోరుజరిగింది. ఉభయులూ ఎక్కువగా నష్టపడ్డారు.
కియాంగ్సిలో చైనాసైన్యాలు సాంకింగుకు ఆగ్నేయంగా శత్రుకేంద్రాలమీద దాడిచేసినవి.

కొత్త రాజప్రతినిధి

స్వింటను ప్రభువు నియమింపబడునా?

మాంచెస్టరు, మే 11:—
మాంచెస్టరుగార్డియను పత్రిక లండను విలేఖరి ఆ పత్రికకు యీలాగు ఒక తంతి వార్తను పంపాడు.
ఇండియాకు క్రొత్తగా ఒకరిని రాజప్రతినిధిగా నియమిస్తారు. అలాగు ఎవరిని నియమించేదన్నీ బ్రిటన్ దొరతనంవారు యీ నెలాఖరులోగానే ప్రకటిస్తారు. బ్రిటనులో యిపుడు మంత్రులు - వున్నవారిలోనే ఒకరిని యిండియాకు రాజప్రతినిధిగా నియమిస్తారు ఇప్పుడు యిండియాలో రాజప్రతినిధిగా వున్న లిన్‌లిత్‌గో ప్రభువుగారి స్థానంలో ఎర్ల్, సర్ జాన్ ఆండర్సన్, సర్ అరి బాల్డు సింక్లరు, స్వింటను ప్రభువు గారలలో యెవరినో ఒకరిని నియమించడానికి యెక్కువ అవకాశాలున్నాయి. స్వింటను ప్రభువు యిప్పుడు పశ్చిమఆఫ్రికాలో రెసిడెంటు మినిస్టరుగా వున్నాడు. గవర్నరు యితడు కూడా బ్రిటను మంత్రివర్గంలో ఒక మంత్రే అని అంటున్నారు.

స్వింటను ప్రభువు యీపదవికి అర్హుడుకాడు?

హారాల్డు మాక్మిలను గారిప్పుడు ఉత్తర ఆఫ్రికాలో వున్నారు. గనక పశ్చిమ ఆఫ్రికాలో ఒకరిని రెసిడెంటు మినిస్టరుగా నియమించవలసిన అవసరం తొలగిపోయిందని కూడా అంటున్నారు స్వింటను ప్రభువుకు పరిపాలనలో అత్యధికమైన సామర్థ్యంవుంది. వీరు విమాన మంత్రిగావున్నప్పుడు మిక్కిలి ప్రశంసనీయమగు పని చేశారు. ఈ సంగతిని తెలుసుకొన్నవారు బ్రిటనులో మిక్కిలి కొద్దిమంది మాత్రమే వున్నారు. మిక్కిలి హెచ్చుమంది యీ సంగతి తెలియచే తెలియదు. రాజకీయాలలో స్వింటను ప్రభువు కన్సర్వేటివుపార్టీకి చేరినవాడు. కన్సర్వేటివులందరిలోను కూడా యితను మిక్కిలి గొప్పతివాది గనక యితనిని యిండియాలో రాజప్రతినిధిగా నియమించగూడదు.

కీ॥ శే॥ మౌలానా అజదు బేగంగారు

కలకత్తా కార్పొరేషనుసభలో పరామర్శ తీర్మానం

కలకత్తా, మే 11:—
భారతకాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం అజదుగారి భార్యవఫాతినొందినందుకు మౌలానా అజదుగారిని పరామర్శ చేయడానికి ప్రత్యేకంగా యీరాత్రి మధ్యాహ్నం కలకత్తా కార్పొరేషనుసభ జరిగింది. సభలో యీ తీర్మానం వక్కటే వుపపాదించబడినది. ఇది సభలో యేకగ్రీవంగా ఆమోదించబడెను. సభలో మరెట్టి కార్యక్రమమున్ను జరుగలేదు. వెంటనే సభ చాలించబడెను.
మేయరుగారు సభలో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి.—
తన అవసానకాలంలో తన భర్తనుచూడాలని అజదు బేగంగారు కోరినా కూడా ఆమెను చూడడానికి మౌలానా అజదుగారికి అధికారులు అనుమతియ్యలేదు. దీనికి గల కారణాలేమిటో అధికారులకే గాని మరెవరికికూడా తెలియవు.
ఈమె మరణంవల్ల మౌలానాగారికిన్నీ వారి బంధుమిత్రులకున్ను కలిగిన దుఃఖం అధికారులు మౌలానాగారికి అనుమతి నియ్యకపోవడంవల్ల మరింత అధికమయింది. భారతమాతపుత్రులలో మిక్కిలి అధికమైన విఖ్యాతిని బడసిన మౌలానా అజదుగారికి కలిగిన యీ దుఃఖమును ఈ కార్పొరేషనువారు కూడా పంచుకుంటున్నారు. యీ కార్పొరేషనువారు మాత్రమే కాదు భారతదేశంలో వున్న ప్రజలందరున్ను కూడా ఈ దుఃఖమును పంచుకుంటున్నారు.

బొంబాయి సెంటినెల్ పత్రికపై కేసు

బొంబాయి, మే 10:—
బొంబాయి సెంటినలుపత్రికలో ఏప్రిలు 28-వ తేదీని అలహాబాదు కోర్టువైఖరిని విమర్శిస్తూ వ్రాయబడ్డ లేఖ కోర్టు ధిక్కారనేరంక్రింద వస్తుందని ఆ పత్రికా సంపాదకునికి ముద్రాపకునికి ప్రచురణకర్తకు అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులు కాలిస్టరు ఆల్సాప్‌గార్లు నోటీసులు జారీచేస్తూ సమాధానం తెలుపవలసిందిగా కోరియున్నారు. ఈ కేసు వేసవి సెలవుల పూర్వం బహుశా విచారణ రాదు.

సింహళంలో ఇండియాప్రభుత్వపు ఏజెంటు

న్యూఢిల్లీ, మే 10:—
ప్రస్తుతం సింహళంలో ఇండియాప్రభుత్వపు ఏజెంటుగానుండి తనపదవిని త్వరలో విసర్జింపనున్న శ్రీ టి. యస్. రాఘవన్ గారికి బదులుగా కరూరు సబ్ కలెక్టరు శ్రీ కే. యం. రాజగోపాలన్ ఐ. సి. యస్. గారు అహోదాకు నియమింపబడుదురని తెలుస్తున్నది.

కొత్త ఆర్డినెన్సు చెల్లదు

లాహోరు హైకోర్టులో వెటిషను

లాహోరు, మే 11:—
సర్దారు శార్దూలసింగు కవీశ్వరుగారిని 26 వ నిబంధనకింద అరెస్టుచేశారు. వీరిని చెరసాలలో సెక్యూరిటీ ఖైదీగా వుంచారు. ఈ నిబంధన చెల్లదని ఫెడరలుకోర్టువారు తీర్పుచెప్పారు. దీనికి అర్హతను కలిగించడానికి ఇండియాదొరతనంవారు రటుపిమ్మట వక ఆర్డినెన్సును చేశారు.
యీ ఆర్డినెన్సుకూడా చెల్లదనియు యీ ఆర్డినెన్సు గత కాలానికి కూడా వర్తించేలాగుకూడా దీనిని చెయ్యడానికి గవర్నరు జనరలుకు అధికారంలేదనియు గనుక శార్దూలసింగుగారిని యిప్పుడుకూడా చెరసాలలో వుంచుటం న్యాయశాస్త్రానికి విరుద్ధం అని యీవారి సంబంధు హైకోర్టులో న్యాయమూర్తి సుహామరు మునతుగారి కోర్టులో సర్దారు సింగుగారి న్యాయవాది అడ్వకేటు మాలికు బరకతీగారు పిటిషనుపెట్టారు.
ఈ నెల 17 వ తేదీని శార్దూలసింగుగారిని హైకోర్టులో హాజరు పెట్టవలెనని దొరతనవారికి నోటీసులు పంపవలసిందని న్యాయమూర్తి మునరుగారు ఉత్తరవుచేశారు. శార్దూలసింగుగారిని యీ కోర్టులో హాజరు పెట్టవలెనని వుత్తరవు చేయగూడదని యీ కోర్టులో వాదించవలసిందని తనకు దొరతనంవారు వ్రాశారని కోర్టులో పంజాబు అసిస్టెంటు అడ్వకేటు జనరలు చెప్పారు.

శ్రీమతి నాగపూరు సరోజినీదేవిగారి విడుదల

నాగపూరు, మే 9:—
మధ్యరాష్ట్రాల అసెంబ్లీ సభ్యురాలైన శ్రీ ఎన్. శర్మగారి కుమార్తె శ్రీమతి సరోజినీదేవిగారిని నాగపూరు సెంట్రలు జయిలులో సెక్యూరిటీఖైదీగా వుంచారు. ఈమెను యీ మధ్య వదిలేశారు. ఈమె యిప్పుడు వార్ధాలో మహిళా ఆశ్రమంలో వున్నారు.

టపాబంట్రోతును కత్తితో పొడిచినందుకు అరెస్టు

చిటగాంగులో యెవరో దుర్మార్గులు ఒక టపా బంట్రోతును కత్తితో పొడిచారు. ఈ సందర్భంలో పోలీసువారు రైతుసంఘ కార్యకర్తలైన అమియా ఘోషు కన్యా అర్పెందు వలిటు, బాబూహరిసేను గార్లను అరెస్టుచేశారు. వీరిలో అమియా కన్యా మాత్రమే జామీనుమీద వదిలారు.

సిల్హెటులో సభలను పూరేగింపు నిషేధం

ఈ నెల 14 వ తేదీనుంచి ఆరునెలల వరకున్ను ఆసాములో సిలహటుజిల్లాలో సభలు పూరేగింపులు మొదలైనవాటిని జరుపకూడదని ఆసాందొరతనంవారు ప్రకటించారు.

యుద్ధంలో చేరవద్దన్నందుకు శిక్ష

ప్రజలు యుద్ధంలో చేరగూడదని జోరహాటులో ఒకసభలో వుపన్యసించినందుకు కొనరాంసయికి యీ మిసరాంబోలా అనే వారికి మేజస్ట్రేటు చెరి రెండేళ్లు కఠినశిక్ష వేశారు.

ఫెడరలుకోర్టు తాత్కాలిక మూడో జడ్జి

న్యూఢిల్లీ, మే 10:—
ఫెడరలుకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన సర్ బిలియం స్పెన్సు గారు వచ్చేవరకు పాట్నా హైకోర్టు న్యా॥ కోలాండుగారు తాత్కాలికంగా ఫెడరలుకోర్టు మూడో జడ్జిగా బహుశా నియమింపబడవచ్చును. (అ. ప్రె.)

సైనికులకు ఉచితముగా పంపబడు బంగీలపై సుంకం ఉండదు

కరాచి, మే 10:—
మిత్రమండలి సైనికులకు ఉచితముగా పంపబడు సిగరెట్లు మున్నగు సామానుల బంగీలపై సుంకం విధింపబడదని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

ఇండియాకు అమెరికను సామగ్రి విమానాలరాక

న్యూయార్కు, మే 10:—
అనేక అమెరికను సామగ్రి విమానాలు అతిమారయు ప్రయాణంచేసి ఇండియా చేరుకొన్నదని న్యూయార్కు రేడియో నేడు ప్రకటించెను.

ఫ్రెంచి-స్పెన్ సరిహద్దు

లండన్, మే 11:—
ఫ్రెంచి-స్పెన్ సరిహద్దులలో ఫ్రాంకో రాని ప్రదేశాన్ని ఇటలీ మిలిటరీ అధికారులు ఏర్పాటుచేశారనీ, ఆ ప్రదేశంలో నివసించనివారు ప్రత్యేకం అనుమతిపొంది అక్కడికి పోవలసివుంటుందనీ జర్మన్ రేడియో ప్రకటించింది.

స్థానిక వార్తలు

ఉద్యోగవార్తలు

మద్రాసు, మే 12:—
శ్రీ ఎం. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యరు జిల్లా విద్యాశాఖాధికారికి మరి అయిదు మాసాలు సెలవు ఇవ్వబడెను.
మహమ్మద్ ఇబ్రహీం బసాదూర్ (డెప్యూటీ కలెక్టరు) గారికి మే 10 వ తేదీనుంచి రిటైరుఅయ్యే దుందు నాల్గు మాసాలు సెలవు ఇచ్చారు.
మహమ్మద్ షేమీరక్కుర్ (డెప్యూటీ కలెక్టరు) గారికి రెండుమాసాలు సెలవు ఇవ్వబడింది.

సర్ అల్లాడి కృష్ణస్వామయ్యర్

అడ్వొకేట్ జనరల్ సర్ అల్లాడి కృష్ణస్వామయ్యరు ఇంగ్లండు మైలాపూరు లోగారి స్వగృహంలో వైభవంగా షష్టిపూర్తి జరుపుకున్నారు.

కలపధరలు

మదరాసుప్రభుత్వప్రకటన:—
కలప ప్రభుత్వానికి అవసరమైతే ఫారెస్టు ఆఫీసులలో ఉన్న షెడ్యూలుధరల ప్రకారం కొంచెం లాభంపైన వక కలపవర్తకుల దగ్గర కలపను ప్రభుత్వం తీసుకుంటూరని తెలుపుతున్నారు. ఈ ధరల షెడ్యూలులు మలబారు, దక్షిణకనరా జిల్లాఆఫీసులలో ప్రస్తుతం తెలుపబడినవి.

రైలుక్రింద శవం

గిండీ, సైదాపేటయగ్య ఒకమధ్యవయస్కుని శవం నిన్న ఉదయం రైలుబండ్లపై కనిపించెను. అతడెవరైనదీ తెలియలేదు.

యం. యు. సి. బంగారు గిన్నె హాకీ పందెములు

యం. యు. సి. బంగారు గిన్నె హాకీ పోటీ పందెములు ఈ నెల 20 తేదీ ప్రారంభమవునని యు, పోటీచేయదలచే హాకీక్లబ్బులు తమ దరఖాస్తులను రు 15 రుసుముతో సహా మే 15 తేదీ సాయంత్రం 6 గంటలలోగా అందజేయగలరని యు పందెముల కార్యదర్శి శ్రీ పద్మనాభనాయుడుగారు వ్రాస్తున్నారు.

రోడ్ల స్థితి

మద్రాసు ప్రభుత్వప్రకటన:—
రోడ్డుల అభివృద్ధికి 1943-44 సాలు బడ్జెటులో తగినంత డబ్బు ప్రభుత్వం మంజూరు చేయలేదని ఒక స్థానికపత్రిక విమర్శించింది. 1943-44 లో 189 లక్షల 82 వేల రూపాయలు ఇందుకు అంచనా వేయబడినది. రోడ్డుల జాగ్రత్త అవసరం, శ్రద్ధ ప్రభుత్వం గమనించకపోలేదు. 1925 లో 6 కోట్ల స్కీము ఒకటి వైస్రాయ్‌గారు తయారుచేసి ఉన్నారు. సెంట్రల్ రోడ్డుఫండులోంచి పెద్ద కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం, గ్రామాలకు సంబంధించినరోడ్లు ఆయా స్థానికసంస్థలు అమలు రచటానికి స్కీములు వ్రాయబడినవి. యుద్ధమువల్ల అవి అమలు జరుపలేకపోయినది. స్థానికసంస్థలకిచ్చే విరాళాలకు పబ్లిక్‌వర్క్సువారి ఖర్చు కలిపితే ఈ ఆరేండ్లకింద 1943-44 కు రూ 176 లక్షల 94 వేలు ఖర్చుచేసినట్లవుతుంది 1938 - 39 లో ఖర్చు రూ 122 లక్షల 41 వేలు మాత్రమే.

స్టాండర్డ్ గుడ్డ

కాకినాడ, మే 11:—
శ్రీ॥ నో॥ పల్లాచేనేత పారిశ్రామిక సంఘాధ్యక్షులు ఇనుకుర్తి వీరభద్రరావుగారు మద్రాసుప్రభుత్వం స్టాండర్డ్సుగుడ్డ విధానం [illegible] ఖండిస్తూ అడ్వయిజరు హోడ్‌గారికి జ్ఞాపిని దాఖలుచేసుకున్నారు. మిల్లుబట్ట సగ 41½ పెర్గ్గా, నూలుధర 7 రెట్లు పెరిగిందనీ అంతేకాక తెలుస్తున్నదనీ, నూలుకాటు రేటుకు 33 1/3 యిచ్చిన ధరకు స్టాండర్డ్సుగుడ్డ బజారులోకి వస్తే నూలుధరకు అడ్డులేక చేనేత పారిశ్రామికులకు తెప్పక్కట్టేదంటున్నారు. ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోగోరుతున్నారు

మద్రాసు సెలవుల హైకోర్టు

అప్పీలు శిక్ష ఖాయపడ్డది

(న్యా॥ హోవెల్)

కాకినాడ, మే 11:—
కేకిలో [illegible] శ్రీ ఎస్. వి. శ్రీనివాసరావు [illegible] జనవరి 9 వ తేదీన నేషనల్ వార్ ఫ్రంటు మీటింగులో విద్వేషకర ప్రసంగం చేసినందుకు నాగపటం ఫస్టుక్లాసు మేజస్ట్రేటు ఒక సం॥ కఠినశిక్షను విధించగా అప్పీలులో సెషన్సుజడ్జి దానిని ఆరునెలలకు తగ్గించెను. దానిపై హైకోర్టు దరఖాస్తు అతడు వ్రాసుకొనగా న్యాయమూర్తి శిక్షను ఖాయముచేసిరి.

బంగారం వెండి ధరలు

కాకినాడ, మే 12:— 1-0 గం.

బంగారం 1-తి	(రూకు ధర)	65-8-0
వరహము 1-తి	(చిల్లర ధర)	65-12-0
వెండి బంగారు	(తులం)	92-8-0
గోల్డు మోహరు తులము 1-తి		91-8-0
వీసము వెండి తులము 100-తి	(రాశి)	133-8-0
వెండి తులం 1-తి		1-5-0

కడుపు నొప్పి వల్ల రాత్రులు నిద్రపుండదు.

మీకు మీరు తిన్నశోషణం రాత్రి అందు ఆమ్లంగా మారుట. ఆ ఆమ్లం, మీ శరీరాన్ని పాడుచేసి, నిద్రకు ఆటంకాలు కలిగిస్తుంది. పనుకోబోయేముందు కొద్దిగా బైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated' Magnesia దూర్చండి, విశ్రాంతిగా నిద్రపుచ్చుకోవండి. మీకు మంచినిద్ర పట్టుతుంది. ఎందుకంటే బైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated' Magnesia ఆమ్లాన్ని పోగొట్టి, రాత్రి నిద్రపుచ్చుటకు బైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated' Magnesia మీకిస్తుంది అందరిపద్దనూ, లేక ఒబాటిల్ వర్తకుల వద్దకు పోరుకుని. 809.

బైసురేటెడ్ మెగ్నీషియా

FREE!

ART PHOTO ALBUM

French Art Photos of beautiful young girls in charming poses are sent against -/5/- postage stamps.

The buyer will get free one Tola chemical Gold worth Rs. 2/8/-.

AMERICAN CORPORATION,

Halka No. 22 (A.Pt.) Amritsar. L 2-32)

అమృత తుల్యమగు

ఎ. పి. యాకుటి

నరయౌవనం, దేదీప్యమానపటుత్వంచేకూర్చు దివ్యౌషధం. రక్తమును పరిశుద్ధపరచును. ధాతుపుష్టి కలిగించును. మీరెంచిన పరిమాణాలు పటుత్వము పొందుకొనును. విద్యార్థులకు సంతృప్తి, ఆనందము కలుగజేయు శక్తి దీనికలదు. రు. 10/-

తయారుచుండుచోటి ఫార్మసీ, 184 సైదాపేటారు, మద్రాసు.

తాంబోళ్లు: బాలే బ్రదర్సు కంపెనీ

ఏజంటులు—రాబిన్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో. బెజవాడ: శ్రీనివాస మెడికల్ స్టోర్సు. మచిలీపట్టణము: నీలిమ అండ్ కో.



కొన్నిరకాల టీలు మంచి రుచినిచ్చి వుంటాయి కాని రసద్రవాన్ని యియ్యవు; మరికొన్ని దీనికి వ్యతిరేకం. అనుభవజ్ఞులైన కయారికవల్ల సర్వోత్కృష్ట టీ, అసమానమైన ఆడవిని యెక్కువ రసద్రవమును—రెంటినీ ప్రసాదిస్తుంది.

త్వరలోనే కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, రంగూన్, కొలంబోలలో బ్రాంచీలు స్థాపించబడును

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు తగిన అడ్రసుకు వ్రాయుడు.

పరమాన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

పాక్టరీలు: మదరాసు: సేలం.

MRTK.12

అవనిగడ్డలో పార్కు స్థాపన

రేడియో, కవితాసమితి నాట్యమండలి సంస్థాపన

అవనిగడ్డ, మే 8:—

ది 7-5-43 తేదీ పాయంత్రం గం. 5 లకు శ్రీ జిల్లాకలక్టరు రావుబహద్దర్ డి. మహంతి గారిచే శ్రీ తంగిరాల వీరరాఘవయ్య పార్కును శ్రీ చల్లపల్లి రాజా రేడియో హౌస్‌ను తెరువబడెను. అవనిగడ్డ పంచాయితీబోర్డు ప్రసిడెంటుగా రయిన శ్రీ కొత్తపల్లి శ్రీ కృష్ణంగారిచే వచ్చిన ప్రముఖులందరకు అల్పాహారవిందు యొసంగబడెను. పూమాగ నాల్గువేలమంది జనము సభకు హాజరయిరి. శ్రీ జిల్లాకలక్టరుగారు సభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ తంగిరాల వీరరాఘవయ్యగారు రు 1500, (సూపరింటెండెంటు ఆఫ్ బ్రాంచెస్, ఫర్ నేటివల్ ఇన్సూరెన్స్ కంపెని) శ్రీ చల్లపల్లి రాజావారు రేడియో హౌసుకు 900, పంచాయితీ బోర్డువారు 2000, శ్రీ లక్కాకర్రుల సుబ్రహ్మణ్యంగారు 200, గ్రామచందా 200 రూపాయలు, పనూలు నెయబడెను. వైరులు బల్లద్వారా సప్లయి చేసినది 275 రూపాయిలు. మొత్తం అయిన ఖర్చులు ఈ విధముగా రు. 6000 అయినట్లు బోర్డు అధ్యక్షులు ప్రకటించిరి.

టి. వి. రాఘవయ్యగారి భూరివిరాళం

శ్రీ రాఘవయ్యగారి జన్మస్థానము అవనిగడ్డ గ్రామము. ఒక క్లబ్ భవనము, ఒక పత్రికను, ఒక వేదపాఠశాల అవసరమని పెద్దలు కోరగా గ్రామస్థులు చేయూత యొసగినచో అందుకు పర్యవసానముల శోధ్యదు దునని సభలో శ్రీ రాఘవయ్యగారు వాగ్దానము చేసిరి. శ్రీ కలక్టరుగారు తేనె గవర్నమెంటు స్థలము గ్రామములోయున్న యడల క్లబ్ భవనమునకు యిప్పించెదమని తెలిపిచ్చిరి.

అవనిగడ్డలో స్థాపింపబడిన శ్రీ కృష్ణ నాట్యమండలివారిచే సారంగధర నాటకము పై వారి సమక్షమున ప్రదర్శింపబడెను.

పండితసభ

శ్రీ రాఘవయ్యగారి పార్కులో పండితసభ జరిగెను. ది 8-5-43 రాత్రి గం 9 లకు దాదాపు 100 మంది పండితులు, విద్వాంసులు సభకు హాజరయిరి. శ్రీ రాఘవయ్యగారు ఉచితరీతిని పన్యాసించిరి.

నాట్యమండలి స్థాపన

అవనిగడ్డ గ్రామములో నాట్యకళాభిమానులు సంఘేశమై యొక సంఘము స్థాపించిరి. యీ సంఘమునకు శ్రీ యేకిన వీరభద్రరావుగారు, వకీలు, అధ్యక్షులుగాను శ్రీ వెంకుంచింతల వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగా నియమించబడిరి.

కవితాసమితి

ది వి. సీ. మయందు సారస్వతాభిమానులు, కవులు కలసి ఒక సమితిని యేర్పాటు చేసిరి. వీరు ప్రతివారము సమావేశమై ఆధునిక సిద్ధాంత ప్రకారము పద్యములు వ్రాయుచు, ఉపన్యాసములు యిచ్చుచు సారస్వతమును అభివృద్ధి పరచవలయునని తలంచిరి.

అవనిగడ్డ గ్రామములో పుస్తక భాండాగారమును స్థాపించిరి. దీనికి తగిన ఆదరణ విరివిగా వచ్చుచున్నది. (స్వ వి.)

పన్నులభారం తగ్గవలెను

ఆందోళన జరుప సత్తెనపల్లి రైతుల తీర్మానం

సత్తెనపల్లి, మే 10:—

కేంద్రప్రభుత్వం వసిన పొగాకుపన్నును గురించియు, మద్రాసుప్రభుత్వం 1943-44 సం॥లో వసూలు చేయదలంచిన రీ సెటిల్‌మెంటు రేట్లనుగురించియు ఆలోచించుటకు కడచినవారం సత్తెనపల్లి తాలూకా రైతు సంఘ యాజమాన్యాన తాలూకా రైతు వర్కర్లు సమావేశం జరిగింది. సభకు తాలూకాలోని వర్కర్లు 50 మందికి పైగా హాజరైరి.

తాలూకా రైతు సంఘాధ్యక్షులు శ్రీ దాట్లగురవరాజుగారే అధ్యక్షత వహించిరి. వావిలాల గోపాలకృష్ణయ్యగారు రీ సెటిల్‌మెంటును గురించియు, పొగాకుపన్నును గురించియు దానివలన కలుగు నష్టాలు వివరించిచెప్పిరి. మోర్తల అమరారెడ్డి కంతంనేని వెంకటసుబ్బయ్య దీనివిషయమై ఏవిధంగా ఆందోళన చేయవలసినది వివరించిరి. అందుపై అనేకరెట్లుగా ఆహారపదార్థాల ధరలు పెరిగి జీవితం గడుపుటయే దుర్భరంగా ఉన్న ఈ రోజులలో ఈ పన్నులు వేయడం మూలుగుతున్న నక్కపై తాడికాయపడ్డట్లున్నది. కావున వెంటనే ప్రభుత్వం పన్నులభారం తగ్గించవలెనని తీర్మానించిరి. ఈ విషయం ఆందోళన జరుపుటకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించుకొనుటకు మహాజర్లు సంతకాలు చేయించుటకు ఫిర్కాకొక దళంవంతున 5 ఫిర్కాలలో ప్రచారంచేయుటకును, 20 వ తేదీ తహసీలుదారువద్దను డిపుటేషను నడుపుటకును తీర్మానించిరి. (ఒ. వి.)

ఆంధ్రవైద్యసమ్మేళనము

రజత జయంతి కార్యక్రమము

బెజవాడ, మే 5:—

బెజవాడనుండి డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రవైద్యసంఘమువారి తీర్మానము ప్రకారము ఈ క్రింది కార్యక్రమము నిర్ణయింపబడినది:. జూన్ 6, 7, 8 తేదీలలో శ్రీ వి. టి. వి. రామానుజస్వామివారి అధ్యక్షతక్రింద సమ్మేళనము జరుగును. గవర్నమెంటు ఇండియను మెడికలుస్కూలు ప్రిన్సిపాలుగారైన శ్రీ పి. వి. కృష్ణారావుగారు ప్రారంభోత్సవము జరుపుటకు అంగీకరించియున్నారు. శ్రీ వైద్య సూర్యనారాయణమూర్తి జమీందారుగారు పతాకోత్సవమును ద్వితీయ్యం వెంకటేశ్వర్లుగారు ప్రదర్శన ప్రారంభోత్సవమును ప్రొఫెసరు డి. రంగాచార్యులుగారు ప్రదర్శన అధ్యక్షులుగను ఎన్నుకొనబడిరి.

పరమత్ ప్రారంభోపన్యాసము శ్రీ పోరి రామశాస్త్రులుగారును, జాతీయ పరిషత్తు అధ్యక్షులుగా, శ్రీమాన్ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులుగారును, వారి తరవాత పరిషత్తు అధ్యక్షులుగా శ్రీ దేశిరాజు నారాయణరావుగారును, నిదానపరిషత్తుకు, ఇంద్రకంటి వెంకటేశ్వరశర్మగారును, ద్రవ్యగుణ పరిషత్తుకు రాణీప్రసాద్ శాస్త్రులుగారును, త్రిదోషపరిషత్తుకు శ్రీ పి. రామానుజస్వామిగారును, యోగవ్యాయామ పరిషత్తుకు శ్రీ టి. కృష్ణమాచార్యులుగారు(మైసూరును), వ్యాపరచనా పరిషత్తుకు శ్రీ పేటూరిశంకరశాస్త్రులుగారును, అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. రజతోత్సవమునకు శ్రీ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

గ్రంథాలయ శిక్షణతరగతులు కూడా రగకూడదా?

సత్తెనపల్లి, మే 12:—

సత్తెనపల్లి నుంచి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిట్లు వ్రాస్తున్నారు:—

మే నెల ఆంధ్రదేశ గ్రంథాలయసంఘం నిర్వహించదలచిన శిక్షణ తరగతులు పెట్టకోవడానికి అనుమతి అడిగితే నిరాకరించిందని ఈరోజే పత్రికలలో చూచా! ఆశ్చర్యపోయినా- రాజకీయాలుగావు. మరేమీ గాదనకాదు. గ్రంథాలయాల్లో పుస్తకాలెట్లా పెట్టుకోవాలె- ఏయేపుస్తకాలు లుంచుకోవాలె-మేలైనదంగా చదువరులకు అందచేయాలె అనే విషయంకూడా చెప్పుకోకూడదంటే ఏమన్నమాట. చైనాలో యుద్ధసమయంలో పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రత్యేక శిక్షణతరగతులు యుద్ధకాలంలో అభివృద్ధిచేస్తూంటే ఇక్కడ విద్యకు సంబంధించినవి కూడా మూసివేస్తున్నది అన్యాయం.

ప్రభుత్వం పునర్విమర్శచేసి వెంటనే ఈ తరగతులు పెట్టుకోవడానికి అనుమతి ఇస్తారని ఆశిస్తా.

కీ॥ శే॥ తలారి వెంకట గోపాలరావుగారి వార్షికోత్సవం

తూర్పుగోదావరిజిల్లా ఆదిమాంధ్రసంఘ అధ్యక్షులిట్లు వ్రాయుచున్నారు:—

పతిత జనోద్ధరణయే స్వాభావిక గుణమై, తూర్పుగోదావరిజిల్లాకు ప్రథమ ఆసిస్టాంటు లేబరుకమీషనరు పదవితో కార్యరూపము దాల్చి, ఉద్యోగానంతరము జీవితాంతము పరమను నిమ్నజాత్యుద్ధరణకై పాటుపడిన కీ॥ శే॥ లను రావుసాహెబు తలారి వెంకట గోపాలరావు నాయుడుగారి ప్రథమ వార్షికోత్సవ సందర్భమున ది 10-6-1943 సం॥ తా॥న రాజమండ్రిలో వారి పేర కట్టబడిన మెమోరియల్ హాలునందు జిల్లాలోని ఆదిమాంధ్ర క్రైస్తవ పండితులను, కవులను, గాయకులను, చిత్రలేఖకులను, నటకులను, హరికథా కాలక్షేపకులను, జానపదగేయ రచనాసమర్థులను, శిల్పులను, నేతపనివాండ్రను, వడ్రంపనివాండ్రను వివిధరకములైన చర్మకారక పనివాండ్రను, ఆలంకారిక కట్టుపనివాండ్రను, సమర్థతను జూపుమరియే యితర చేతిపనివాండ్రనైనను స్త్రీలనైనను, పురుషులనైనను ఆహ్వానించి సన్మానింతురుగాన ఆయాచిగములు సమర్థులైనవారు వెంటనే తమ చిరునామాలతో సహా పని వివరములను నీక్రింద అడ్రసుకు వెంటనే తెలుపగోరెదను.

శ్రీ. జి. జే. శామ్యుయెల్, గోపాలరాయ ప్రాసాదం, రామచంద్రపురం, తూర్పు గోదావరి జిల్లా.

దివితాలూకా గ్రాంటు పాఠశాలల యుపాధ్యాయుల సంఘము

అవనిగడ్డ, మే 8:—

అవనిగడ్డ సి. బి. యమ్. హైయర్ ఎలిమెంటరీ పాఠశాల భవనమునందు శ్రీ చామర్తి వెంకట్రామయ్య బి. యే. బి. ఇడి. గారి అధ్యక్షతను సమావేశమై ఈ దిసువ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

(1) గ్రాంటుస్కూళ్ల యుపాధ్యాయులకు హాయ్యగ్రేడు రూ 14 ల వద్దనుంచి రు 20 ల వరకును, సెకండ్ గ్రేడు గ్రేచర్లకు రు 18 ల నుంచి రు 25 ల వరకును మంజూరు చేయవలసినది గా కోరిరి.

(2) యుద్ధము బత్యాలు 2 నుంచి రు 5 లవరకు హెచ్చించవలయునని యును, (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

కారంచేడు

మే 9:—కారంచేడు నాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ రంగనాయకులుగారి కుమార్తె లి॥ సుబ్బమ్మను నానులపాలెంలో గొప్ప శ్రీమంతులైన కొల్లా సుంగమ్మగారిమనుమడు చి॥ వెంకటేశ్వర్లకు యిచ్చి కారంచేడులో శ్రీ రంగనాయకులుగారి స్వగృహమందు వివాహము జరిగినది. (ఒ. వి.)

తెలప్రోలు

మే 10:—కృష్ణాజిల్లా తెలప్రోలు గ్రామములోని శ్రీ వేమన గ్రంథాలయ 10 వ వార్షికోత్సవసభ ఈనెల 15 వ తేదీ శనివారం రాత్రి 8 గంటలకు గుంటూరుజిల్లా రైతువాయులు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యగారిఅధ్యక్షతక్రింద జరుగనున్నది. ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు సభాప్రారంభ మొనర్చెదరు.

కడవ

మే 9: — బన్నేరుతాలూకా తహశీల్దారుగారైన శ్రీ వి. బదరీనారాయణరావుగారి జ్యేష్ఠపుత్రుడైన శ్రీ రాఘవేంద్రరావుగారికిని కీ॥ శే॥ కృష్ణస్వామి రావుగారి పుత్రికయైన శ్రీమతి ఇందిరాబాయిగారికిని ఈ దినము ఇచ్చట పాణిగ్రహణము జరిగినది. వధూవరులను అనేకమంది పురప్రముఖులు ఆశీర్వదించుటకై వచ్చియుండిరి. (స్వ. వి.)

బళ్లారి

మే 11.—పుగాకుపై ఎక్సైజు పన్ను విధిస్తూ ప్రభుత్వం తెచ్చినచట్టాన్ని నిరసిస్తూ బళ్లారిపట్టణ వర్తకసంఘంవారు భారతప్రభుత్వానికో విన్నపాన్ని అంపుకున్నారు. దీని వల్ల ఒక్కొక్క సందర్భంలో 100% మరియొక సందర్భంలో 200% కూడా పన్ను విధించబడినట్లయిందనీ గ్రామీణులు దీన్ని భరించలేరనీ ఇది అన్యాయమనీ వారి వివాదం. (స్వ. వి.)

వెద్దాపురం

మే 10:—నిన్నను తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాజనసభ శ్రీ యుప్పల చిన అంకయ్య మునిసిపల్ చైర్మన్‌గారి అధ్యక్షతను స్థానిక మునిసిపల్ స్కూలులలో జయప్రదముగా జరిగినది.

"ప్రస్తుత పరిస్థితులవలన శ్రీ గవర్నమెంటువారు ప్యాకుచేసిన యుద్ధపు అదనపు అలవెన్సులను ఈ జిల్లాలో వున్న అందరు వుపాధ్యాయులకు ఇవ్వవలసినదిగా కోరుచూ ఒక తీర్మానమును చేసిరి." (స్వ వి.)

రేపేంద్రపాటి కేసులో ముద్దాయిల విడుదల

తెనాలి, మే 10:—

తెనాలితాలూకా రేపేంద్రపాటి గ్రామంలో యుద్ధప్రచారపు సభలో అల్లరిగావించినారని శ్రీ చల్లపల్లి ఆదెయ్య వగైరాలపై తెనాలి సబ్ మేజస్ట్రేటుగారివద్ద పెట్టిన కేసులో విచారణ గావింపబడి ముద్దాయిలు నిర్దోషులని సదరు కేసులో తీర్పు జెప్పబడెను. (స్వ. వి.)

కాండూరి సీతారామయ్యగారికి శిక్ష

రేపల్లె, మే 11:—

రేపల్లెలో పత్రికా విలేఖరి శ్రీ కాండూరి సీతారామయ్యగారిపై నిషిద్ధవాఙ్మయ మందెనని తేలిపిన కేసులో ఒంగోలు అడిషనలు మాజిస్ట్రేటు కె. వైద్యనాథంగారు దేశరక్షణచట్టం క్రింది వీరికి 6 నెలలు కఠినశిక్ష విధించి సి. క్రాసు యిచ్చిరి. వీరు నేడు అలిపురం జెయిలుకు తీసికొని పోబడిరి. (ఒ. వి.)

లోహపు మార్కెటు

మదరాసు, మే 11:—

ఇనుముకమ్మిచీలలు 1 "నుండి 2" పాను 1కి రూ 2-4-0, డిటో 3 "నుండి 6 పాను 1కి రూ 1-12-0.

ఇనుముచట్రం చీలలు 20, 5-0-0 18, 16 బి. డబ్ల్యూ. జి. పౌను 1 కి రూ 5-0-0.

ఇనుము కొయ్య మరచీలలు పిలింగు 1 కి రూ 5-8-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

గొట్టనూతులపంపులు 1¼" 1½" రూ 12-0-0

కుళాయిలు ఇత్తడిమూతలు ½" రూ 2-8-0 ¾" రూ 3-8-0.

ఉక్కు చదరపు రేకులు హండ్రెడ్ వెయిటు రూ 80.

ఎం. ఎస్. రౌండు రేకులు ¼" రూ 55. 3/8" రూ 45. ½" రూ 40.

ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 50 నుండి 65.

మలాము రేకు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి. రూ 80.

మలాము తీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు రూ 350 నుండి 480.

యం. యస్. అడ్డగడియములు మరలు ½" 3/8" ½" రూ 3. రూ 1. రూ 1.

ఇత్తడి గుండ్రనికడ్డీలు ¼" నుండి 1" రూ 4-0-0 యల్. బి.

గుండ్రని రాగికడ్డీలు ¼" నుండి 1" పౌను 1 కి రూ 5-0-0.

తీగెలు 3/16" నుండి ½" రూ 180 నుండి 150.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 12:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగుడ్డంగులు)

కొత్తరకం మెడిక్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	98-8-0	99-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి		
పెక్కురకం	180-0-0	
ఎక్సుపెల్లర్	187-0-0	188-0-0
కొంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9	
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	220-0-0	225-0-0

చక్కెర

కాకినాడ 43-7-6 43-11-9

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, మే 12:—

జపాను పట్టుపలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.		
84/2 నిప్పాన్ చలవరకం	42-8-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	స్టాపులేదు
(150 నెం. 1) జోతి	,,	
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రెయాన్ నూలు		స్టాపులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	30-8-0	
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	33-14-0	
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	39-12-0	
80 నెం (5 పౌనులు)	57-0-0	
(కోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		స్టాపులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	31-4-0	
40 నెం రంగవిలాస్ (10 పౌ)		స్టాపులేదు
40 నెం కామధేను (10 పౌను)	47-2-0	
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాపులేదు
60 నెం పయనీరు (5 పౌ)	42-0-0	
60 నెం కొతారి	40-0-0	
60 నెం ఇతర రకాలు (5 పౌ)	38-8-0	
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	39-4-0	
80 నెం. పయనీరు (5 పౌనులు)		స్టాపులేదు
80 నెం.	60-0-0	
100 నెం. పయనీరు ,,		స్టాపులేదు
,, ,, ఇతర రకాలు	,,	
28 నెం (10 పౌ)	36-0-0	
30 నెం ,,	38-0-0	
32 నెం ,,	40-0-0	

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, మే 11:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
నాయిదా	23-1/2	23-1/2

బ్రాన్స్ బార్ బంగారు పౌ. 8-8-0 8-8-0

లండన్ సత్తురేకులు

లండను, మే 11:—

	వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
మలాంచేసిన డోరియారేకులు (యస్. ఒ. బి. బొంబాయి) పౌ	25½	25½

లండను మారకము

లండను, మే 11:—

తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¼	4.03¼
,, మాడ్రిడ్	40.3	40.3
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండన్, మే 11:—

	వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి మే - , జూను		
,, ,,	21-0-0	21-0-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		
,, ,,	32-10-0	32-10-0
పసుపుగింజలు ,,	34-0-0	34-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరళో ఒలిచిందటన్ను 1-కి		
పశ్చిమ కోస్తాసరకు పౌ	41-0-0	41-0-0
తూర్పుకోస్తాసరకు పౌ	41-10-0	41-10-0
అవిశెనూనె లండన్ మార్కెటు		
అవిశెనూనె (చుమురునూత్రం) లండన్ హండ్రెడ్ వెయిటు	46/6	46/6

కెడ్డీ అండ్ కో, (రిజిస్టర్డు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

బౌమధనులు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటంచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట నిశ్చయనివెట్టి, జీనకు మేలు బోధలను ఆరోగ్యకరంగలుగా చేయుటచే.

ఉపదేశములకు:—

కెడ్డీ అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

రు. 60,000 ల విలువగల

అధరగాలు యిచ్చి నేయబడుచున్నవి

గా గ్యాగోల్డు అందరికి పెట్టియటానికి 6 డజనాల న్యూగోల్డు, ఒకజత వెనిపోసులు, బంగారు ఫౌన్సీగాజులు, 2 ఉంగరాలు కాంబినేషన్సు పెట్టుట పబడును. ఈ కిట్ సెమతీసీలేయుటయేగాక మంచిగా ప్రాసుకొనుడుం. ఈ బంగారం నీటు నాణ్యత అసలుబంగారం లాగే నీటుపడును. బంగారంతో కలియును. బొమ్మల క్యాలండరు, పూర్తి వివరాలు ఉచితము. J (2-82)

NEW GOLD SUPPLY CO,

Halka No 22, (A. Pt.) Amritsar.

సులభమార్గము

దగ్గు, ఆయాసము

నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒక్కటే

స్టేట్రిబ్యూటర్లు: ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.



రైల్వే పనిచేయు ఒక్క రోజులో ఒక్క మైలు రవాణా చేయుటకు సరకు టన్నుల సంఖ్య యెంత హెచ్చుగా వుంది. కాదు?

ప్రతి దినము ఒక్కొక్కమైలు టాక్సుమహాలకు యెన్నో రెట్లెక్కువ తూగునంత బరువును మోసుకు పోవుటయేట్లా వుంటుందో ఆలోచించండి! ప్రతి రోజు పదిలక్షల మైళ్ల 78 టన్నుల సరకును మోసుకు పోవుటంటే యేమిటో యోచించండి. కాని రైళ్లు ఆ పని చేస్తున్నవి. ప్రతి రోజు రాత్రింబగళ్లు ప్రతి నిమిషము పనిచేసి, ఇండియాయొక్క ముఖ్య సరఖరాలను, దేశములో యీ కొననుండి ఆ కొనకు గొంపోవును.

ఇంకా 3965 ప్యాసింజరు ట్రెయినులలో 17,07,047 మంది ప్రయాణీకులను తీసుకు పోవటానికి తిరుబడి గలుగ జేసుకొంటవి. అవి ఒక్క రోజులో.

మన ప్రయాణములను తగ్గించ వలెను. యెక్కువ సరఖరాలను, యెక్కువ శుపాకులను, యెక్కువ నుండు గుండు సామగ్రిని, అది యిది యనకుండ, జపానీయులను బలముగా నెదిరించుటకు, అవసరమైన సామగ్రి నంతయు రవాణా చేయుటకు, రైల్వేలకు మనము చేయగల్గిన సహాయమంతయు చేయవలెను.

రైళ్లు చేయవలసిన పని యెంతోవున్నది

యుద్ధ సామగ్రుల రవాణాలకు అవకాశమివ్వండి

దేశీయ యుద్ధ రంగమును నిర్మించుడు

N62

మిత్రరాజ్యాలలో ఐకమత్యం

అవసరమని న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు, మే 11:—

మిత్రరాజ్యాలవారిలో రాచకీయ ఐకమత్యం అవసరమని న్యూయార్కు టైమ్సు పత్రిక నేడు రాస్తున్నది. ఐరోపాఖండ యుద్ధం ఆరంభం కానుంది. రష్యాసంగతి మనకు బాగా తెలిసేవుంది. రాజకీయ రంగంలో కూడా ఐక్యం అవసరం. మిత్రరాజ్యాల వారిలో ఎవరెవరు వారివారి హక్కులకోసం వాదిస్తున్నారు, పోలండు, రష్యాల తగాదా ఇందుకు నిదర్శనం. యుగోస్లావియా కూడా ఇందుకో నిదర్శనమే. కొంతవరకు అమెరికా సం. రా. కూడా ఈదారినే నడుస్తున్నది. కాని పీటర్సిటికంటెను ఫ్రాన్సులో సంపూర్ణ ఐక్యం కుదరటం చాలా అవసరం. ఫ్రాన్సులో ఐకమత్యం లేకపోవటం చాలా దురదృష్టం. ఏమంటే ఫ్రాన్సు ఇప్పుడు యుద్ధరంగం కాబోతున్నది. జర్మను నిర్బంధం తొలగడంతోటే ఫ్రెంచివారు అంతర్యుద్ధం పేరుపేరు నాయకత్వాలకింద ఫ్రాన్సు ప్రవేశించి, రాజకీయ సంఘర్షణను బయలుదేరతీస్తే మిత్రరాజ్యాల కన్నిటికీ నష్టంకలుగుతుంది. బలమైన, ఐకమత్యంకలిగిన ఫ్రాన్సు లేనిది స్థిరమైన ఐరోపా వుండజేరదు' అని పైపత్రిక రాసింది.

జర్మను జలాంతర్గామి ముంచబడెను

వాషింగటను, మే 10:—

గత మార్చినెలలో ఉత్తర అమెరికా సమీపంగా ఉన్న పెట్టు ఇండీసు దీవులకు 8 మైళ్లదూరంలో ఒక పెద్దజర్మను జలాంతర్గామి కన్పించగా దానిని అమెరికను జలవిమానము ముంచివేసెను. దానిలో సురక్షితులైనవారు 11 మంది నీటిమీద కన్పించి వారికి ఆహారవస్తువులు పైనుండి పడవేయబడెను. వారు నీటిపై తేలుటకు కొయ్యపలక పడవేయబడెను. 5 గురు జర్మనులు ఆ కొయ్యపలకమీదకు ఎక్కిరి. సముద్రతరంగములవల్ల వారిని రక్షించుట కష్టసాధ్యమయ్యెను. 11 మంది జర్మనులలో 6 గురు జలాంతర్గామిని విడిచి నీటిలో మునిగి చనిపోయిరి.

కృపానిధిగారికి 'హిందుస్థాను టైమ్సు' సంపాదకత్వం

ఢిల్లీ, మే 11:—

ఢిల్లీలో హిందూస్థాను టైమ్సు పత్రికకు సంయుక్త సంపాదకుడుగా వుండిన సుబ్రహ్మణ్యంగారు లాహోరు ట్రిబ్యూను పత్రిక ప్రధానసంపాదకులుగా నియమించబడినారు. వీరు హిందూస్థాను టైమ్సు పత్రిక యజమానులు సుబ్రహ్మణ్యంగారి స్థానంలో జె. వి. కృపానిధిగారిని హిందూస్థాను టైమ్సు పత్రికకు నేటినుంచి సంయుక్త సంపాదకునిగా నియమించారు.

క్రోషియా ఫాసిస్టుపార్టీ సభ్యుల బర్తరపు

లండను, మే 11:—

జర్మను పక్షాభిమానియను క్రోట్‌క్విస్లింగు నాయకుడు పావెలిచ్ అనువతడు అచ్చటి ప్రభుత్వపక్షమున ఉస్తాషీ ఫాసిస్టుపార్టీనుండి అందరు ఉపనాయకులను, కమిసార్లను బర్తరపుచేసినట్లు జర్మను వార్తా సంఘం సోమవారం రాత్రి దెలిపెను.

ఇళ్లసోదాలు - అరెస్టులు

కలకత్తా, మే 11:—

ఈవారాళ కలకత్తాలో పోలీసువారు రెండు యిళ్లను సోదాచేశారు. కొన్ని కాగితాలను తీసుకొనిపోయారు. ఒకనిని అరెస్టుచేశారు.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

జీవిత తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కట్టడరుకైందు వెల రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.

కలయువారు:

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

ఇండియా ప్రభుత్వ కర్తవ్యం

ట్రాన్సువాలు భారత కాంగ్రెసు సంఘంవారి తీర్మానం

జోహాన్సుబర్గు, మే 12:—

ట్రాన్సువాలులోని భారత కాంగ్రెసు కార్యసంఘ సభ జోహాన్సుబర్గులో జరిగింది.

"దక్షిణాఫ్రికాదొరతనంవారితో యిండియాదొరతనంవారి కిటుపైని రేగిన సంబంధమూకూడా వుండగూడదు. దక్షిణాఫ్రికాలో యిండియాదొరతనం వారిపై కమీషనే గాని ప్రపంచంలో యిండియాకు యేవిధమైన గౌరవమూ కూడా వుండదు. దక్షిణాఫ్రికాదొరతనంవారు యీలాటి బిల్లును చేయడంవల్ల వారు కేవులు పునుపడంబడికే మరకులను పూర్తిగా వుల్లంఘించిన వారైనారు. ఇది అట్లాంటి కుచార్టరుకున్న ప్రజా ప్రభుత్వ సిద్ధాంతమున కున్ను కూడా విరుద్ధమై బ్రూను కమిటీవారి సూచనలకు విరుద్ధంగా వీరు ట్రాన్సువాలు చట్టమును మళ్లీ అమలులో పెట్టారు అనే తీర్మానం సభలో ఆమోదించబడెను.

న్యాయవాదులు ఖైదీలతో మాట్లాడడానికి అనుమతి

నాగపూరు, మే 12:—

న్యాయవాదులు చెరసాలకు వెళ్లి చెరసాలలోవున్న సెక్యూరిటీఖైదీలతో మాట్లాడడానికి రాష్ట్రీయదొరతనంవారు ఏర్పాటు చేయరలెను. ఈ ఖైదీలకుమున యీన్యాయవాదులు నాగపూరుహైకోర్టులో హాయిగయను పర్వను దరఖాస్తులను దాఖలు చేశారు. వీటినిగురించి వారు యీ ఖయిదీలతో మాట్లాడవలెను. అని రెండు దరఖాస్తులగురించి నాగపూరు హైకోర్టు న్యాయమూర్తులు పోలకు-పురాణికగార్లు ఉత్తరువు చేశారు.

రూయికరు-భరేగార్ల పక్షమున దాఖలు చేయబడిన పిటీషనులను గురించి న్యాయమూర్తులు జూను నెల 21 వ తేదీని విచారణ చేస్తారు.

డా॥ ఖరేగారు ఢిల్లీ ప్రయాణం

నాగపూరు, మే 12:—

రాజప్రతినిధికార్యసంఘంలో ఓనర్లీసు శాఖసభ్యుడైన డాక్టరు ఎన్. బి. ఖరేగారు యీ నెల 17 వ తేదీన నాగపూరు నుంచి ఢిల్లీ వెళతారు.

నాగపూరు, మే 11:—

రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యుడుగా నియమించబడిన డాక్టరు ఎన్. బి. ఖరేగారి గౌరవార్థం నాగపూరులో పత్రికలకు సంబంధించినవారు కొందరు కలసి యీవారళ మధ్యాహ్నం మితాహారవిందు చేశారు. ఈ విందు సభలో పలువురు ఖరేగారిని అభినందిస్తూ మాటలాడారు వీరికి ఖరేగారు కృతజ్ఞతను తెలిపారు. ఇండియా పరిహద్దులలో యుద్ధం జరిగితే యేడల భారతీయులే యిండియాను కాపాడుకొనవలసియుంటుంది, అని యీ యుద్ధం ఆరంభమైన కొత్తలో నేను అభిప్రాయపడ్డాను. ఇండియాలో ప్రజలకు అప్పుడు కలిగిన అభిప్రాయాలు కాలాను గుణ్యంగా మారుతూ వున్నాయి. ఇందుకు నేను చాలా సంతోషిస్తున్నాను, అని ఖరేగారన్నారు.

ఫజలులు హకుగారు హైకోర్టులో వాదించవచ్చును

కలకత్తా, మే 12:—

ఒక సెక్యూరిటీ ఖైదీపక్షమున అడ్వకేటు ఫజలులు హకుగారు కలకత్తా హైకోర్టులో ఒక దరఖాస్తును దాఖలుచేశారు. దీనిని గురించి వాదించడానికి హకుగారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు యీ ఖైదీ విషయంలోనే కొన్ని ప్రశ్నలను సంధించారు. గనక యీ ఖైదీపక్షమున వీరు వాదించగూడదు అని కోర్టులో ప్రభుత్వన్యాయవాది చెప్పారు.

నేనిప్పుడు ప్రధానమంత్రిని కాను. నేను అడ్వకేటును గనక వాదించడానికి నాకు హక్కువుంది అని హకుగారు చెప్పారు.

హకుగారు యీ కోర్టుకు చెందిన అడ్వకేటు గనక యీ కోర్టులో వాదించడానికి హకుగారికిహక్కువుంది. హకుగారి కేసులో వాదించదలచినట్లయితే వారివాదమును నేను వినక తప్పదు. అని న్యాయమూర్తి మిత్తరుగారన్నారు.

విజయనగరం, మే 9:—

ఆంధ్ర కళాపరిషత్తు ప్రారంభోత్సవసభ శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి అధ్యక్షతను మొన్నటిదినమున జరిగెను. ఉదయం అధ్యక్షులు సరస్వతీపూజ జరిపించిరి.

సాయంకాలం మరల సభ ప్రారంభమైనది. శ్రీ కొవ్విడి రామంగారు పరిషత్తు యొక్క ఆశయములు వివరించుచు, పారస్వతాభివృద్ధికొరకు కృషిగూర్చియు, సరిపత్తు పుస్తకాభివృద్ధినిగూర్చి మాట్లాడించిరి. శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు కళలుగూర్చి ఉపన్యసించిరి. శ్రీ పటాయని సంగీత రావుగారు సంగీతప్రదర్శనముచేసిరి. పిమ్మట కార్యదర్శి శ్రీ జె. ఆదినారాయణగారి అభినందనములతో సభ ముగిసెను.

ఇండియా - అమెరికా ప్రజలవైఖరి

ప్రతికూల ప్రచారం అధికంగా వుంది

భారతీయుల కర్తవ్యం- ఖన్నాగారి సూచనలు

పెషావరు, మే 11:—

ఈవారళ పెషావరులో జరిగిన విశేషజనుల సభలో రాయిబహదరు మెహరుచందు ఖన్నాగారొక ప్రసంగం చేశారు. దానిలో వారిలాగు చెప్పారు.

పెరలు హార్బరులో శత్రువులచర్య విషయంలో పగదీర్చుకోడానికి అమెరికా సంయుక్తరాష్ట్రాలవారు దీక్షపూనారు.

ఇండియా అమెరికా దేశాలు

అమెరికాలో వున్న మొత్తం జనసంఖ్య ఇండియాలో వున్న మొత్తం జనసంఖ్యలో మూడవవంతు మాత్రమే.

ఇండియాలోకంటే అమెరికాలోనే సుతాలు జాతులు భాషలు మొదలైనవి చాలా హెచ్చుగా వున్నాయి ఇండియాలో హరిజనసమస్య వున్నట్లే అమెరికాలో నీగ్రోల సమస్య వుంది. రాజకీయాలలో భిన్నాభిప్రాయాలు గల పార్టీలుకూడా అమెరికాలో చాలా హెచ్చుగానే వున్నాయి. కాని అమెరికాకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుంది. గనక ఎన్నివిభేదాలున్నప్పటికి దేశాభివృద్ధికి నీటివల్ల యెటువంటి ఆటంకమున్ను కలుగకుండా వుండేలాగు దొరలనంవారు చేస్తున్నారు.

అమెరికాలో ప్రజలలో అయికమత్యం సంపూర్ణంగావుంది. అందువల్ల ఆదేశానికి బలంకూడా చాలా అధికంగానేవుంది. పరిశ్రమలు, వ్యవసాయం, ఆర్థికాలు, విద్యయుదలైన అన్నిశాఖలలోను అమెరికాలో అత్యధికమైన అభివృద్ధి కలిగింది. నిజమైన ప్రజలయుద్ధం అనగా యేమిటో అమెరికాకు వెళితేగాని మనం స్పష్టంగా తెలుసుకోలేము.

ఇండియా విషయంలో శ్రద్ధ

అమెరికాలో సామాన్యప్రజల కందరికీ కూడా అంతర్జాతీయ సమస్య విషయంలో యెటువంటి శ్రద్ధవుందో అటువంటి శ్రద్ధయే వారికి యిండియా విషయంలో కూడావుంది. భారతసమస్యనుగురించి అమెరికా ప్రజలకు మిక్కిలి స్పష్టంగా యేమిన్నీ తెలియదు. అనేకమంది యిండియానుగురించి అనేకవిధాల ప్రకటనలను అమెరికాలో చేస్తూవున్నారు. ఇవి పరస్పర విరుద్ధంగానే వుంటున్నాయి. అందువల్ల అమెరికాలో సామాన్య ప్రజలకు యిండియాను గురించిన నిజస్థితి యెంతమాత్రం తెలియడంలేదు. వారికంతా అయోమయంగానే కనపడేలాగు ప్రచారకులు చేస్తున్నారు. వీరైనంత త్వరలో యుద్ధంముగియవలెను. యుద్ధంలో మిత్రమండలికి అఖండవిజయం కలగవలెను. అమెరికాలో ప్రతివ్యక్తియున్నుకూడా ముఖ్యంగా కోరుకున్నది గనక దీనికి అభ్యంతరమును కలిగించేటటువంటిన్ని మిత్రమండలికి బలహీనతను కలిగించేటటువంటిన్నీ యేపనినికూడా అమెరికావారెంతమాత్రం సహించరు. ఇండియా స్వాతంత్ర్యమునుగురించి యుద్ధం ముగిసేవరకున్ను ఆలోచించడానికి వీలులేదనే అమెరికాలో మిక్కిలి హెచ్చుమంది అభిప్రాయపడుతున్నారు.

అమెరికావారికి నిజస్థితిని ముఖ్యంగా తెలియజేయవలెను

యుద్ధంముగిసినతరువాత సంధిసభలో జరిగే నిర్ణయాలన్నీ అమెరికావారి సూచనలప్రకారమే జరుగుతాయి. ఈ సభలో అమెరికావారికి సంబంధించిన చాలా హెచ్చుగావుంటుంది. గనక ఇండియానుగురించిన నిజస్థితిని అమెరికాలో ప్రజలందరున్ను కూడావూర్తిగా తెలుసుకోవాలి. ఇతరదేశాలవారుకూడా తెలుకోవాలి. ఈ విషయంలో మనం మిక్కిలి ప్రబలమైన ప్రచారం చెయ్యడం మనకు ముఖ్యతమమైన కర్తవ్యమై ఇదివరకు అమెరికాదేశీయులకున్ను యితర దేశాలవారికినీ ఇండియా విషయంలో కలిగినదురభిప్రాయాలన్నిటిని కూడా మనం వెంటనే తొలగించవలె, అని ఖన్నాగారన్నారు.

అపవ్యంభనమును వెంటనే తొలగించవలెను

ఇండియాలో కలిగిన అపవ్యంభనమును వెంటనే తొలగించడమును గురించి మిక్కిలి పట్టుదలతో పనిచేయవలసిందిగా బ్రిటను దొరతనంవారిని కోరుతున్నామని కూడా ఖన్నాగారన్నారు.

ఈ అపవ్యంభనం తొలగదు అనే అభిప్రాయంతో పనిచేస్తే అది తొలగదే తొలగదు. దీనిని తొలగించి తీరాలి అనే గట్టి పట్టుదలతో పనిచేస్తే అది తప్పకుండా తొలగిపోతుంది.

విశాలమైన దృక్పథం

యుద్ధం ముగిసినతరువాత యిండియాకు స్వాతంత్ర్యం యియ్యబడును అని బ్రిటను మంత్రివర్గంలో ప్రధానులైనవారు చాలామంది చాలాసారులు టపుకు వాయించారు.

ఇది నిజమే అయినట్లయితే వారు అతివిశాలమైన దృక్పథంతోనే పనిచేయాలి గాని సంకుచితమైన దృక్పథంతో పనిచెయ్యగూడదు. స్వాతంత్ర్యమును బడసిన ఇండియా దేశానికన్నీ బ్రిటనుదేశానికన్నీ అత్యధికమైన స్నేహభావం ఏర్పడవలెను.

అంతర్జాతీయ రక్షకదళం

నూతన ప్రపంచ నిర్మాణ విధానంలో వొంటెత్తు గుణంవారికి తావుదొరకదు. అంతర్జాతీయ రక్షకదళం (పోలీసుఫోర్సు) లేకపోయినట్లయితే ప్రపంచంలో సమస్త దేశాలను రక్షించడాని కింతమాత్రము పీలుపడదు. ఇండియాలోని జనసంఖ్యనుబట్టి యీ రక్షణదళంలో భారతదేశ ప్రతినిధులు కూడా వుండాలి అని ఖన్నాగారన్నారు.

అపవ్యంభనం యేలాగు తొలగుతుంది

ఇండియాలో అన్ని పార్టీలవారికిన్నీ కూడా నిష్కపటమైన హృదయపరివర్తనం కలగాలి. అప్పుడు దొరతనంవారున్ను కాంగ్రెసువారున్ను కూడా తమ పద్ధతులను మార్చుకోవాలని అన్ని పార్టీలవారున్ను దొరతనంవారిని కాంగ్రెసు వారినికూడా కోరాలి. ఇది జరిగినట్లయితే యీ అపవ్యంభనం తప్పకుండా తొలగిపోతుంది.

భారతస్వాతంత్ర్యం ప్రభుత్వ ప్రకటన

యుద్ధం ముగిసినవెంటనే యిండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం తప్పకుండా లభిస్తుందని గట్టినమ్మకం యిండియాలో ప్రతివ్యక్తికిన్నికూడా కలిగేందుకు తగినరీతిగా బ్రిటను దొరతనంవారు వెంటనే ఒక ప్రకటన చేయవలెను అని ఖన్నాగారన్నారు.

పార్టీలవారికి ప్రకటన

యుద్ధం ముగిసేవరకున్ను వివాదాస్పదములైన సమస్యలను వేటినికూడా మేము తలపెట్టబం. మేము వెంటనే దేశంలో జాతీయ ప్రభుత్వమును యేర్పరుస్తాము. అని దేశంలో అన్నిపార్టీల ప్రధాన నాయకులున్ను కలిసి వెంటనే ఒక ప్రకటనను చేయవలెను. అని ఖన్నాగారన్నారు.

విలేఖరులు వంపుతూవున్న వార్తలు

అమెరికాపత్రికలకు యిండియాలోని విలేఖరులు పంపుతూవున్న వార్తలు నిష్పాక్షికంగా వుండడంలేదు. ఇది మంచి పద్ధతి కాదు. అని ఖన్నాగారన్నారు.

స్టాండర్డుగుడ్డ

విశాఖపట్నముజిల్లాలో ఉత్పత్తి ఏర్పాటులు

విజయనగరం, మే 9:—

స్టాండర్డుగుడ్డ తయారుచేయుటకు మదరాసుప్రభుత్వము నిర్ణయించినప్రకారము, మద్రాసురాష్ట్ర చేనేత సహకార సంఘము వారు బాధ్యతవహించి వారి ఇన్స్పెక్టరును ఈ జిల్లాకు పంపిరి. వారిని కలుసుకొని అడుగగా ఈ క్రింది విధముగ చెప్పిరి.

"ప్రథమముగ ఈ జిల్లాలో 200 మగ్గములచే, ప్రాథమిక సహకార సంఘముల ద్వారా స్టాండర్డుగుడ్డ తయారుచేయుటకు నిర్ణయించితిమి. పని ప్రారంభించిన తరువాత, వందలకొలది నుగ్గములు హెచ్చు చేయవలసి యున్నది. ఇంకనూ చేనేతవారికి ఇచ్చు మజూరీలు రహస్యముగా ఉంచబడినవి. ఈ జిల్లాలో అన్నిరిపోర్టులు తీసుకొనినతరువాత నూలుధరలు ప్రస్తుత బజారు ధరకు ఎంత ఎక్కువగా ఇవ్వవలసియున్నదో చూడవలసియున్నది. స్టాండర్డుగుడ్డ తయారు అయినతరువాత సహకారసంస్థల డిపోల ద్వారా అమ్మబడును. కొద్ది దినములలో అన్నియు తేలగల వనియు చెప్పిరి.

(స్వ. వి.)

ఆంధ్ర లిబరలుసంఘ తీర్మానము

విజయనగరం, మే 9:—

ఆంధ్రలిబరలుసంఘముయొక్క కార్యవర్గసభ మొన్నటిదినమున శ్రీ ఎ. జె. గోపాలరావు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతను జరిగెను.

జాతి, రాజకీయ కులకక్షులులేని భారతీయులను, ఆర్థిక, దేశరక్షణ శాఖలలో కూడ నియమించవలెననియు, దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు భారతీయులపట్ల చేసిన శాసనమును ఖండించుచు, వెంటనే బ్రిటిషు ప్రభుత్వమువారు దక్షిణాఫ్రికాప్రభుత్వమువారికి, ఈ నిరోధకచట్టమును ఉపసంహరించవలసినదిగా సలహా ఇవ్వవలెననియు, ముస్లిమ్‌లీగ్ వారు పాకిస్తానుగూర్చి చేసినతీర్మానమును ఖండించుచు, తీర్మానాలు గా వింపబడెను. సర్వసమ్మత రాజ్యాంగ నిర్మాణప్రణాళికను తయారుచేయుటకు ఒక సంఘమును ఏర్పరచవలసినదిగాను, అఖిల భారత లిబరలుసంఘ ఉపాధ్యక్షులవారిని కోరుచు, భారతదేశమునకు డొమినియన్ స్టేటును ఇవ్వవలసినదిగా (యుద్ధానంతరము) కోరుచూ తీర్మానించిరి.

(స్వ. వి.)

మద్రాసు కార్పొరేషను

చెన్నపురి, మే 12:—

మేయరు సి. తాడులింగం మొదల్యారు అధ్యక్షతను నిన్న సాయంత్రం 8½ గంటలకు మద్రాసు కార్పొరేషను సామాన్య సమావేశం జరిగినది. సివిలిజిస్సెన్సు కమిటీకి గైరుహాజరైన సభ్యులు యూసూబ్ హాసన్ సతి పేరు ఎన్. రాజగోపాలన్ గారు సూచించగా టి. చంగల్వరాయన్ గారు తెలిపిన ఆక్షేపణను మేయరు అంగీకరించిరి. సిబరతుల్లా, కె. ఎస్. రంగారావు, వి. చక్రయ్యశెట్టి, టి. ఆర్. కోదండరాము మొదల్యారు, సి. కె. వినాయక మొదల్యారు, సి. పాండ్యన్ గారలు సివిలిజిస్సెన్సు కమిటీకి సభ్యులుగా ఎన్నుకోబడిరి.

తాటికుప్పం జాలరివాండ్ల గృహనిర్మాణానికిగాను కౌన్సిలువారు మేయరు నిధికి రూ 500/- మంజూరుచేసిరి. ఇస్లాంబాద్ పేట ఘరమ్మకుకు రూ 25,000 ఖర్చుగాని డబ్బునుంచి వచ్చించుటకు అంగీకరించబడెను. ప్లాజస్సు గ్రాండ్ పేరి అనే పేరు కడా॥ గురుస్వామి మొదల్యారు రోడ్డు అని పిలుచుటకు అంగీకరించబడెను మరికొన్ని నిత్యకృత్యవహార విషయముల పరిష్కారముతో సభ ముగిసెను.

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

బండ్లపేరు బయలుదేరువేళ వచ్చువేళ

కలకత్తా మెయిలు సా. 5 20 ఉ. 8 50

గ్రాండ్‌ట్రంకుఎక్స్‌ప్రెస్ ఉ. 7 40 రా 7 35

కుర్డారోడు ప్యాసింజరు రా. 7 40 ఉ. 12 10

వాల్తేరు ప్యాసింజరు ఉ. 8 50 రా. 7 15

బొంబాయి మెయిలు సా. 6 35 ఉ. 6 40

,, ఎక్స్‌ప్రెస్ ఉ. 7 30 సా 7 50

రేణిగుంట ప్యాసింజరు — ఉ. 9 50

బెంగ్లూరు మెయిలు రా. 8 15 ఉ. 6 20

బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ మ. 10 35 మ. 4 40

బెంగ్లూరు ప్యాసింజరు ఉ. 6 0 రా. 100

బెంగ్లూరు ప్యాసింజరు రా. 9 5 ఉ. 6 0

అరక్కోణం ప్యాసింజరు సా. 5 30 —

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్ రా. 8 0 ఉ. 6 55

మల-కొ. ఎక్స్‌ప్రెస్ రా. 7 10 ఉ. 7 18

"ఆస్ప్రో" అమ్మకము

డిస్ట్రిబ్యూటర్లకు లాభాపేక్ష లేదు

'ఆస్ప్రో' ప్రొప్రైటర్లుగాని, సోల్ డిస్ట్రిబ్యూటర్లమైన మేముగాని లాభాలు పొందాలనే ఉద్దేశ్యంతో ప్రకటన చేసిన వాటికంటె ధరలు పెంచలేము. పడవలు లేకపోవడంవల్ల ఆస్ప్రో రవాణా తగ్గిపోయింది. కొందరు దురుద్దేశ్యంతో ఉన్న సరకును కొని ప్రజలకు అసాధారణవెలలకుఅమ్ముచున్నారు. జె ఎల్. మోరిసన్ సన్ & జోన్సు (ఇండియా) లిమిటెడ్.

FREE

EARN Rs. 775 PER MONTH

If you are earnest to earn upto Rs. 775/- per month, please secure the agency of our Real French Gold. Six tolas French Gold, one pair fancy bangles, one pair ear-ring, two finger rings latest fashion, are despatched as sample. FREE. Complete catalogue of ornaments and Agency terms sent free. Write to-day. THE ALLIED TRADERS, P. B. 261, (A Pt.) LAHORE. C (2-31)

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును సమర్థవంతముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును వివరించి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలి రు 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పబ్లిషర్స్, రాజమండ్రి.

ఉచితము

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

యువతీమణుల ఫోటోలు వివిధ పోజులలో తీయబడినవి. రు 0-8-0 ల పోస్టు స్టాంపులు పంపిన శాంపిల్సు పంపబడును. E. (2-81)

THE INDO-BRITISH CO.,

(Photos Dept.) (A. P. M.) P. B. 233, LAHORE.

వసంత కుసుమాకరము

మధుమేహము, రాజపురుషులు, జీర్ణకుష్ఠవ్యాధులు, శుక్లనష్టము, నరములు బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయుచుండు మా ఔషధము, పాశ్చాత్య వైద్యులయందు నాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

వెంటనే బయలుదేరుటకు

ఎక్కువ లైటు కాంతికి

Local Agents:—

THE GENERAL ELECTRIC Co, (INDIA) LTD, MAGNET HOUSE, Mount Road, Madras, & at Bangalore, Coimbatore & Hyderabad.

(695)

స్వార్పు చేయుటకు & లైటుకు

రక్త-దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణగ్రహణి మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1-4-0

16 ఔ॥ ,, ,, 3-0-0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్ బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

గమనింపుడు

ఈ ట్రేడుమార్కు

DINGHY BRAND. COPAL VARNISH

వార్నిషునే కొనుడు. చురుకుగా ఆరునది. చిరకాలము ఊండునది. మంచి మెరుగు ఇచ్చునది.

ఢింగి బ్రాండు

Shalimar

కోపాల్ వార్నీషు

పెయింటు కలర్ & వార్నీషు కంపెనీ లిమిటెడు.

పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు: మెసర్స్. శ్రీపాద నరసింహామ్ బ్రదర్స్, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకోడ్.

హిందూ దేశపు శ్రేష్ఠమైన కర్పూరతైలము అవిసెనూనె తోనే యీ వార్నీషు తయారు చేయబడినట్లు ప్రసిద్ధమైన షాలిమార్ ఫ్యాక్టరీవారు గ్యారంటీ యిచ్చెదరు

Printed and Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.